విడి ప్రతి రూ.15/-

విజయవాడ మహోత్సవాలు
సెంటర్ స్ప్రెడ్‌లో

జూన్ 2011

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక



తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో
పాలివారమగుటకు మనలను పాత్రులుగా జేసెను.

కొలస్సీ 1:12

# మార్చినెలలో రాజాంపేట గ్రామంలో జరిగిన శాంతి, సువార్త మహాసభలు



డా॥ దేవ గారి ప్రార్థన



పాస్టర్.రత్నరాజు



పాస్టర్లు - రత్నరాజు గారు, తిమోతి గారు, దేవ గారు,.క్లెమెంత్ గారు, డేవిడ్ గారు, సంసోను గారు



నూతన యెరుషలేము ప్రార్థన మందిరము పాస్టర్ రత్నరాజ్ ఆధ్వర్యంలో శాంతి, సువార్త మహాసభల్లో
డా॥ దేవ ప్రసంగించారు. చిన్న గ్రామమైనా అశేష ప్రజలు హాజరై దైవ దీవెనలు స్వీకరించారు.

1976 - 2011 35
సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన
ఆధ్యాత్మిక మాసపత్రిక

*The largest circulated Telugu Christian monthly since 35 years*

జూన్ 2011 | సంపుటి 35 | సంచిక 6

వ్యవస్థాపకులు
**ఆచార్య ఆరార్కె మూర్తి**

ప్రచురణకర్త, సంపాదకులు
**డా॥ దేవసహాయం దండల**

గౌరవ సలహాదారులు
**ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి**

సహకారం
**పాస్టర్ పి. సురేశ్ బాబు**

సంపాదక వర్గం
**బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, బ్రదర్ ఆర్. ఎలూజై, రెవ. కె. జాన్ మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్**

సహాయ సంపాదకులు
**బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్**

మా అడ్రస్
**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్,
గుణదల, విజయవాడ - 520 004,
ఫోన్ : 0866- 2456547,
మొబైల్: 9490 11 3300/ 994 833 5222
*E-mail: spandana1976@gmail.com*

## స్పందన ఆఫీసుకు రావాలంటే...

విజయవాడలో, గుణదల ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్‌లో ఉన్న పాత పంచాయితి ఆఫీసు సెంటర్‌కు రావాలి. అక్కడ ఉన్న దేవాలయం ప్రక్కనే ప్రగతి నివాస్ అపార్ట్‌మెంట్స్ ఉంటుంది. మొదటి అంతస్థులో రెండో అపార్ట్‌మెంట్ FF2

**ఆఫీసు సమయం ఉ॥ 10 నుండి సా॥ 5 గం.**

## ఈ సంచికలో..

| | |
|---|---|
| ప్రకటన గ్రంథం | 6 |
| కుమ్మరి పాత్ర | 8 |
| హత్తుకొని ఎత్తుకొనును | 10 |
| అర్థవంతంగా కొనసాగిద్దాం | 12 |
| నా గానము నీ కోసమే! | 14 |
| మంచి ముత్యం | 16 |
| ముత్యముకంటే అమూల్యమైనది | 18 |
| బైబిల్ స్టడీ | 20 |
| చిన్నారి విశ్వాసులు | 22 |
| అవసరమైంది యేసే | 26 |

### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాల్లో |
|---|---|---|
| 1 సంవత్సరం | ₹ 150 | $ 20 |
| జీవిత సభ్యత్వం | ₹ 2000 | $ 200 |
| పోషక సభ్యత్వం | ₹ 150 (ప్రతినెల) | $ 20 |

**ప్రత్యేక మనవి**


అందరికీ చందా అందుబాటులో ఉండాలని 150 రూ.లుగా ఉంచాము. వాస్తవానికి సుమారు 200 రూ.లు పైగా ఖర్చవుతుంది గనుక 200 పంపగలిగిన వారు, కానుకలు పంపగలిగిన వారు ఈ సేవకోసం ప్రార్థించి, ప్రభువు మిమ్మును ప్రేరేపించినట్లు సహకరించాలని మనవి. ఇప్పటికే ఈ సేవలో ఆర్థికంగా సాయపడుతున్నవారికి మా ప్రత్యేక వందనాలు. మీరు పంపే చెక్కులు, డ్రాఫ్టులు, యం. ఓలు స్పందన (SPANDANA) పేరు మీద పంపాలని మనవి. వెంటనే మీకు స్పందన ఆఫీసునుండి ఉత్తరం పంపిస్తాము. దేవుడు మిమ్మును దీవించును గాక!

అకౌంట్ పేరు "స్పందన" (SPANDANA)

ఆంధ్రాబ్యాంక్, గుణదల (బ్రాంచ్), విజయవాడ
ఆన్‌లైన్ అకౌంట్ నం. 015810100016691
ISFS Code - ANDB0000158

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రామవరప్పాడు (బ్రాంచి), విజయవాడ
ఆన్‌లైన్ అకౌంట్ నం. 31541230212
IFSC Code - SBIN0011100

Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA** Printed at **Spandana Offset Printers**, Suryaraopet, VJA-2. Ph:2430148, For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.




### మరలా రండి...

దైవజనులైన దేవ గారికి, బందపురం (ప॥గో॥జిల్లా) మే 17,18 తేదీలలో జరిగిన శాంతి సువార్త మహోత్సవాల్లో మీరు చెప్పిన వాక్య సందేశాలు నాకు, మా గ్రామానికి ఎంతో ఆశీర్వాదకరంగా వున్నాయి. ఓ సామాన్యమైన కుటుంబంలో నుండి ఉన్నతమైన స్థితికి దేవుడు మిమ్ములను ఏ విధంగా వర్ధిల్ల చేసాడో మీ సాక్ష్యం వింటుంటే మా కళ్ళనిండా నీరు, ఆత్మలో ఆనందం కలిగాయి. సందేశం చివర్లో మీరిచ్చిన రక్షణ తీర్మానపు పిలుపు మా ప్రభు అంబేద్కర్ యూత్‌ను ఎంతగానో ప్రభావితం చేసాయి. మరో రెండు గ్రామాల్లో మా టీమ్ అంతా కలిసి మీ ద్వారా సభలు నిర్వహించా లనుకుంటున్నాము. మరలా మా వూరు తప్పక రండి! మీ ప్రార్థనల వలన మా సంఘంలో స్వస్థతలు రక్షణ కార్యాలు జరిగించిన దేవునికే మహిమ!

***ఈదూరు చినబాబు, బందపురం.***

### దైవ సందేశములు

స్పందన పాస్టర్ గారికి వందనములు. స్పందన మాసపత్రిక అనేక దైవసందేశములతోను, తెలియని అనేక విషయములు తెలియజేస్తు ఉన్నది. టి.వి కార్యక్రమములు కూడా వీక్షిస్తూ ఉన్నాము.

***యస్.యఫ్.సి.పుష్పవల్లెమ్మ, కడప.***

### అనేక శీర్షికలతో..

ఇన్ని సంవత్సరాలుగా ప్రతినెల అనేక శీర్షికలతో స్పందన మాసపత్రికను మాకందిస్తూ, ఆధ్యాత్మికముగా మమ్ములను బలపర్చుచున్నందుకై హృదయపూర్వక వందనములు. ఇకంకా మీ సేవ అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఉన్నత శిఖరాగ్రములను అందుకోవాలని అనగా ఆత్మీయులను ఉజ్జీవింపజేస్తూ, నామాకార్థులను, అన్యులను ప్రభురాజ్యములో నిలువబెట్టుటకు స్పందన పత్రిక దోహదపడవలెనని ప్రార్థించుచున్నాము.

***జి.జె.సుందర్రావు, శ్రీరామ్‌నగర్.***

### బైబిలు అంతా చదివినట్లు..

స్పందన మానపత్రికలోని విషయాలు చదువుతుంటే మొత్తం బైబిలు అంతా చదివినట్లు గమనిస్తున్నాము. బైబిలు విషయాలు చదువరులకు బాగా అర్థమయ్యేటట్లుగా వ్రాస్తున్నారు. అందుకుగాను ప్రభువు నామమున మీకు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాము.

***జి.వి.రత్నం, పాలకొల్లు.***

### హృదయాలను కరిగించింది

దైవసేవకులైన డా॥దేవసహాయం గారికి వందనములు. స్పందన టి.వి కార్యక్రమం ద్వారా వాక్యపరిచర్య విని మాకు ఎంతో సంతోషం కలిగింది. మీరు అందించే వాక్యము మా హృదయాలను కరిగించింది.

***కె.మంగాయమ్మ, హైదరాబాదు.***

### ఆల్టర్‌కాల్ - మీ స్పెషాలిటీ

డా॥దేవ గారికి విజయవాడలో జరిగిన మూడు రోజుల సభలకు నేను వచ్చాను. ఆత్మల కోసం మీ భారం, దర్శనం నాకు చాలా నచ్చింది. ఆత్మానుసారమైన భారాన్ని ఈ రోజుల్లో బహుతక్కువ చూస్తున్నాం. రక్షణ కోసం మీరిచ్చే పిలుపు ఆల్టర్ కాల్ మీ ప్రత్యేకత. దేవుడు మీ సేవను సమృద్ధిగా ఆశీర్వదిస్తాడు.

***డా॥క్రిస్టీనా, విజయవాడ.***

### చాలా ఆధ్యాత్మికంగా

క్రీస్తునందు ప్రియులైన ఎడిటర్ గారికి శుభములు, మీరు పంపిన "స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక" అందినది. ఈ నెల సంచికలోని విషయాలన్ని చాలా ఆధ్యాత్మికంగా ఉన్నాయి. ఈ మీ పరిచర్యను దేవుడు ఇంకా అభివృద్ధి పరచాలని మీ కోసం ప్రార్థిస్తున్నాను.

***జీవజలములు రేడియో పరిచర్యలు, విశాఖపట్నం***

# ఆణిముత్యాలు

**వి**శ్వాసి జీవితంలో ప్రేమ ఒక గొప్ప చోదక శక్తి. ప్రేమ సంఘమంతటినీ సమైక్యపరుస్తుంది. ఐక్యత ఒక గొప్ప శక్తిగా ఆవిర్భవిస్తుంది. ప్రేమలో నిండుదనం ఉంది. విశ్వాసుల మధ్య సయోధ్య ఏర్పడుతుంది. ప్రేమ పరలోకాన్ని తలపింపచేస్తుంది. విద్వేషం నరకప్రాయం. సమైక్యతలో ఏక వాక్యత ప్రవర్తిల్లుతుంది. సమైక్యత అన్నప్పుడు తండ్రి కుమార పరిశుద్ధాత్మల ఏకత్వం. ఇదే త్రిత్వం. అలాంటి సమైక్యత సంఘంలో విశ్వాసులందరి మధ్య కొనసాగాలని దేవుని చిత్తం. త్యాగపూర్వకమైన ప్రేమ యేసుక్రీస్తు సౌశీల్య సారాంశం. పరార్థమైనది. అది శ్రావ్యమైన స్వర సమ్మేళనం లాంటిది. సంఘ సమైక్యత యేసుప్రభువుకు ఎంతో ఇష్టమైన అంశం. దేవుని దృష్టిలో సంఘం ఎంతో అమూల్యమైనది. ప్రతి సంఘ బిడ్డా సంఘాన్ని కాపాడటానికి కృషి చేయాలి. సమైక్యతను భంగం వాటిల్లకుండా ప్రవర్తించాలి. విభిన్నమైన ఆశయాలు, ఉద్దేశాలు, సంఘర్షణలను పెంచకుండా అరికట్టాలి. అందరికి ఒకే మనసు, ఒకే భావం, ఒకే ఆత్మా ఉంటే సమైక్యత స్థిరపడుతుంది. సహజంగా అందరిలో వైవిధ్యం ఉంది. కాని అందరూ తమలోని పరిశుద్ధాత్మను బట్టి మొత్తం సంఘానికి క్షేమాభివృద్ధి కలిగించే విధంగా కలిసి కృషిచేయాలి. ఐక్యత అంటే అందరూ ఒకే లాగా ఇష్టమున్నా లేకపోయినా మైనపు బొమ్మల్లాగా ఉండి పోవటం కాదు. నిర్మాణాత్మకమైన సంఘటిత కృషి పరిశుద్ధాత్మ నేతృత్వంలో కొనసాగాలి. అందరి లక్ష్యం ఒకటే! పరిపక్వతకు రుజువేమిటి అంటారా? అభిప్రాయ భేదాలు సమైక్యతను బలహీనపరచకుండా జాగ్రత్త పడాలి. ఒకరిని ఒకరు సహించాలి. అసలు రహస్యమేమిటంటే విశ్వాసులందరూ ఒకప్పుడు పాపులే. ఎడవమొఖం పెడమొఖంగా ఉండి ఏదుటివాడే పాపి నేను కాను, పరిశుద్ధంగా ఆకాశం నుండి ఊడి పడ్డాను అన్నట్లు వ్యవహరించటం చేటుకు దారితీస్తుంది. తగాదాలు, కక్షలు, అపరిపక్వతకు రుజువులు ఎన్ని బలహీనతలు ఎవరిలో ఉన్నా, సహవాసాన్ని గౌరవించాలి. ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి గాని నిరుత్సాహపరచకూడదు.

క్రీస్తునందు భవదీయుడు - ఆరార్కె

# మనలో మాట....

ప్రియ పాఠకులకు

**'ఆయన నీకు సహాయము చేయుటకు ఆకాశవాహనుడై వచ్చును'** ద్వితి. కాం. 33. 26 అనే వాగ్దానంతో యేసు ప్రభువు దివ్యనామమున మరో మాసం మీకు శుభములు తెలియజేస్తూ ఈ సంచిక పఠనకు మిమ్మును ఆహ్వానిస్తున్నాను.

మత్తయి 15వ అధ్యాయంలోని కనాను స్త్రీ ఉదంతంలో నుండి శ్రేష్టమయిన విశ్వాసానికి కావల్సిన నాలుగు విషయాలు- **(1) పశ్చాత్తాపం (2) సమస్య వచ్చినపుడు విశ్వాసంతో నేరుగా ప్రభువు వద్దకే వెళ్లటం, అపారమైన గౌరవం (3) పట్టుదల (4) విధేయత** అనే 4 అనుభవాలను క్లుప్తంగా ధ్యానిద్దాం.

***1. పశ్చాత్తాపం వ. 22.*** ***కనాను స్త్రీ యొకతె వచ్చి- ప్రభువా, దావీదు కుమారుడా,నన్నుకరుణింపుము, నా కుమార్తె దయ్యముపట్టి, బహుబాధ పడుచున్నదని కేకలువేసెను***

**- ప్రభువా! - దావీదు కుమారుడా!! - నన్ను కరుణించు!!** పశ్చాత్తాపంతో పలికే మాటలు, చేసే ప్రార్థన అద్భుత ఫలితాలను సాధిస్తుంది. అవును, క్రింది వచనంలో మోషే వేడుకున్నట్టు ఆయన కరుణకోసం మనం ప్రతి రోజూ వేడుకోవాలి. నిర్గమ కాం. 34. 6-9 అతని యెదుట యెహోవా అతని దాటి వెళ్లుచు - **యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములుగల దేవుడైన యెహోవా ఆయన వేయి వేలమందికి కృపను చూపుచు, దోషమును అపరాధమును పాపమును క్షమించును.**

***2. అపారమైన గౌరవం, నేరుగా ప్రభువు వద్దకే వెళ్లడం.*** - వ. 22 ***నా కుమార్తె దయ్యము పట్టి బహు భాధ పడుచున్నది.***

*గమనించాలి. ఈ రోజున క్రైస్తవ విశ్వాసులు సహితం ఏదైనా సమస్య వచ్చినపుడు అన్యులద్వారా ప్రభావితమయి జ్యోతిష్యాలను, పంచాంగాలను, అమావాస్య పౌర్ణమి దినాలను పాటిస్తూ అన్యసాంప్రదాయాలను తెచ్చిపెట్టుకుని వాటిని ఆశ్రయిస్తున్నారు. నూతనంగా అన్య కుటుంబాల నుండి వచ్చిన వారు కొందరు బలహీన విశ్వాసాన్ని బట్టి ఈ జాఢ్యం వారిని త్వరగా వదలటం లేదు. ప్రార్థన చేస్తారు మిగతా అన్యవిషయాలు కూడా పాటిస్తారు. చాలా విచారం. పాఠకులలో ఎవరైనా అలాంటి బలహీనతలో ఉంటే ప్రభువు ఆత్మ నింపుదల సాయాన్ని కోరాలి. వాటిని విడిచి పెట్టాలి. ఏ సమస్య వచ్చినా మనం నేరుగా ప్రభువు వద్దకే వెళ్లాలి.*

*భక్తుడుపౌలంటున్నాడు* 1 థెస్స 1.9 - **మీరు విగ్రహములను విడిచిపెట్టి, జీవముగల వాడును సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకును........** *మనము మన దేవునికి చెందిన వారము. మన దేవుడైన యేసయ్యకు స్వాస్థము. ప్రియ పాఠకులారా! ఇద్దరు యజమానులను సేవించటం బహు ప్రమాదం.*

***3. పట్టుదల***

*- వ. 23. 24, అందుకాయన ఆమెతో ఒక్కమాటయైనను చెప్పలేదు. అప్పుడాయన శిష్యులు వచ్చి*-***ఈమె మన వెంబడి వచ్చి కేకలు వేయుచున్నది గనుక ఈమెను పంపివేయుమని ఆయనను వేడుకొనగా ఆయన- ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱెల యొద్దకే గాని మరి ఎవరియొద్దకును నేను పంపబడ లేదనెను***

అనేకసార్లు మన ప్రార్థనలకు జవాబురావాలంటే పట్టుదల ప్రార్థన ఎంతైనా అవసం. ఆమె కేకలు వేస్తూనే ఉన్నది. ఈ స్త్రీలో ఉన్న పట్టుదల మనకూ శిరోధార్యమవును గాక! అలనాడు పేతురు చెప్పినట్టు - యోహాను 6. 66 **మన ప్రభువు నిత్యజీవపు మాటలు గలవాడు, దేవుని పరిశుద్ధుడని** మనము విశ్వసించాలి.

***4. విధేయత. వ. 25-27*** అయినను ఆమె వచ్చి ఆయనకు మ్రొక్కి ప్రభువా, నాకు సహాయము చేయుమని అడిగెను. అందుకాయన- **పిల్లల రొట్టె తీసికొని కుక్క పిల్లలకు వేయుట యుక్తము కాదని** చెప్పగా ఆమె- ***నిజమే ప్రభువా, కుక్క పిల్లలు కూడ తమ యజమానుల బల్ల మీదనుండి పడుముక్కలు తినును గదా*** అని చెప్పెను.

అంటే ఒక రకంగా చూస్తే ప్రభువు ఆమెను కుక్క అంటున్నాడా! అయినా సరే ప్రభువు నేను కుక్కనే అన్నట్టు నీ ఆశీర్వాదం నాకు చాలయ్యా, నీ ఆశీర్వాదం నాకు కావలయ్యా! అంటూ ప్రభువునే వెంబడించిన ఆమె విధేయత మనమూ నేర్చుకుందాము.

ఆమె ఓ రహస్యాన్ని ఇట్టే పట్టేసింది. రొట్టెలో ఎలాంటి శక్తి ఉన్నదో రొట్టె ముక్కలో అలాంటి శక్తే ఉన్నది. రొట్టెలో గుడ్డు ఉంది, తీపి ఉంది, శక్తి ఉంది - రొట్టె ముక్కలో కూడా గుడ్డు, తీపి, శక్తి ఉంటుంది. మన ప్రభువు ఇచ్చే రొట్టె ముక్కయినా చాలు!

**ఈ గొప్ప విశ్వాసానికి ప్రభువు స్పందన** - వ. 28 అందుకు యేసు ***అమ్మా,నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్టే నీకు అవునుగాక*** అని ఆమెతో చెప్పెను. ***ఆ గడియలోనే ఆమె కుమార్తె స్వస్థత*** నొందెను.

దేవునివాక్యంలోని ఓ శ్రేష్టమయిన మాట యిర్మియా 29. 13 ఇదే యెహోవా వాక్కు। మీరు **నాకు మొఱ్ఱ పెట్టుదురేని మీరు నాకు ప్రార్థన చేయుచు వత్తురేని నేను మీ మనవి ఆలకింతును.**

ప్రియ పాఠకులారా, ఈ నాలుగు లక్షణాలు మన జీవితాల్లో అనుభవంగా కలిగియుండటానికి పరిశుద్ధాత్ముడు మనకు సహాయం చేయును గాక!

ఆత్మలసేవలో మీ సోదరుడు

**దేవసహాయం**

## ఈ మాసపు పాట

ఆచార్య ఆరార్కే

### మనో స్పందన

**ఆశాజ్యోతిని వెలిగించు**
**మనో స్పందన కలిగించు**
**అంతరంగ తిమిరంలో**
**కాంతిరేఖ పొడిగించు**
**చింతలన్నీ తొలగించు**

**యేసు నా హృదయమే నీ నివాసం**
**నాకీ లోకమే ఒక ప్రవాసం**

**ఆత్మ తీవ్రతతో**
**ప్రభు సేవా దీక్షలో**
**ఆత్మల సంపాదనలో**
**అత్యధిక విజయమివ్వు**

**యేసు నా హృదయమే నీ నివాసం**
**నాకీ లోకమే ఒక ప్రవాసం**

### ఆహా అన్నది

ఊహా ఏదో నామనసులో
ఆహా అన్నది
పరలోక సీమలోకి నన్ను
ఆహ్వానిస్తున్నది

యేసునందు విశ్వాసం ఒక స్పృహ
ఆధ్యాత్మిక అచ్చులలో అం అః
నమ్మటానికి సమస్తమూ సాధ్యత
రమ్మనగానే రావటం నీ బాధ్యత

యేసునందు ఏ శిక్షా విధి లేదు
యేసు రక్త బలి లేనిదే పాపం పోదు
యేసు నామ మహత్యము సత్యము
యేసు రాక ప్రవచనాలు తథ్యము !



**ఆచార్య ఆరార్కే**

**రేడియో పాఠం**

# ప్రకటన గ్రంధ పరమ సత్యాలు

(8)

**సా**క్ష్యపు గుడారంలో ప్రధాన యాజకుడు దీపాలు ఆరిపోకుండా, కొడికట్టకుండా పర్యవేక్షించేవాడు. యేసు సంఘముల మధ్య సంచరించే గొప్ప ప్రధాన యాజకుడు. దీపం వెలగడానికి పరిశుద్ధాత్మ నూనె సరఫరా అవుతూ ఉండేటట్లు ఆయన చూస్తున్నాడు. యోహాను సువార్త 15వ అధ్యాయంలో తీగెలు ఫలించాలని వ్యవసాయకుడు ఫలించని తీగెలను కత్తిరిస్తాడు. కొమ్మలు బహుగా ఫలిస్తాయి. అలాగే దీపవృక్షం వెలగాలి. నూనె పోసేవాడు, వత్తిని సరిచేసేవాడు ఆయనే. వెలగని వత్తిని తీసిపారేస్తాడు. ఫలించని తీగెను ఆయన ద్రాక్షవల్లినుండి తొలగిస్తాడు. కత్తిరించి అవతల పారేస్తాడు. యేసు దీపస్తంభాలమధ్య సంచరిస్తున్నాడు. అయన నిత్యుడు, అయన ఉనికి నిత్యమైనది. దానియేలు గ్రంధం 7:9 అయన సింహాసనాసీనుడు, మహావృద్ధుడు. ఆయన వస్త్రములు హిమమువలె దవళముగాను ఆయన వెంట్రుకలు శుద్ధమైన గొర్రె ఉన్నివలే తెల్లగా ఉన్నాయి. ఆయన కన్నులు అగ్నిజ్వాలలు. యేసు నీ హృదయములోకి, అంతరింద్రియములలోకి సూటిగా చూడగలడు. నీ ఆంతర్యమును ఆయన బాగా ఎరుగును. ఆయన పాదములు అపరంజితో సమానం. కొలిమిలో పుటము పెట్టబడిన అపరంజి. అది తీర్పును సూచిస్తుంది. యేసు మరణానికి అది సంకేతం. ఇత్తటి బలిపీఠం. మనకు రావలసిన తీర్పునకు ఆయన గురి అయ్యాడు. సంఘం మారుమనస్సు పొందాలి. ఆయన స్వరం విస్తారమైన జలప్రవాహముల ధ్వని. అధికారపూర్వకమైన మహాధ్వని. ఈయనే ప్రభువైన యేసుక్రీస్తు. ప్రకటన 1:16–20 అయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని ఉన్నాడు. అయన నోటినుండి రెండంచుల గల వాడియైన ఖడ్గమొకటి బయలువెడలుతున్నది. ఆయన ముఖము మహాతేజస్సుతో ప్రకాశిస్తున్న సూర్యునివలె ఉన్నది. నేను ఆయనను చూడగానే చచ్చినవాని వలే ఆయన పాదముల యొద్ద పడ్డాను. ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి నాతో అన్నాడు "భయపడకు నేను మొదటివాడను కడపటివాడను జీవించేవాడను, మృతుడనయ్యాను గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై ఉన్నాను. మరియు మరణము యొక్క పాతాళలోకము యొక్క తాళపు చెవులు నా స్వాదీనములో ఉన్నాయి. కాగా నీవు చూచిన వాటిని విన్నవాటిని వీటి వెంట కలుగబోయే వాటిని అనగా నా కుడిచేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీప స్తంభముల సంగతిని వ్రాయి.


సింహాసనాసీనుడైన మహిమగల ప్రభువు

### యేడు నక్షత్రములు, స్థంభములు

ఆ యేడు నక్షత్రములు యేడు సంఘములకు దూతలు. ఆ యేడు దీపస్తంభములు యేడు సంఘములు. ఆయన కుడిచేతిలో యేడు నక్షత్రాలున్నాయి. అంటే ఆయన వశములోనే ఉంది ఈ విశ్వమంతా. ఆయన నోటినుండి రెండంచులుగల వాడియైన ఖడ్గము వెడలింది. ఖడ్గము అంటే దేవుని వాక్యమే. హెబ్రీ 4:12 "దేవుని వాక్యము సజీవమై, బలముగలదై, రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటే వాడిగా ఉండి ప్రాణాత్మలను, కీళ్ళను, మూలుగలను విభజించేంతమట్టుకు దూరుతూ హృదయము యొక్క తలంపులను, ఆలోచనలను శోధిస్తున్నది. దేవుని వాక్యం తీర్పు తీరుస్తుంది. ప్రతి ఒక్కరము దేవుని వాక్యపు తీర్పుకిందే ఉన్నాము.

### మహా ప్రకాశము

ఆయన ముఖము సూర్యుని వలే మహా తేజస్సుతో ప్రకాశిస్తుంది. మనం ప్రకాశిస్తున్న సూర్యుణ్ణి కన్నులు తెరచి చూడలేము. అలాంటప్పుడు ఆ సూర్యుణ్ణి సృష్టించిన దేవుణ్ణి చూడగలమా? మహిమలో మహా ప్రకాశములో ఉన్న యేసుక్రీస్తును చూడగలమా? క్రీస్తు ఈ లోకంలో శరీరధారియై ఉండగా యోహాను ఆయనకు అతి సన్నిహితుడు. మేడగదిలో వారు భోజనానికి కూర్చున్నప్పుడు యోహాను యేసు వక్షస్థలం మీద ఆనుకుని ఉండేవాడు. పత్మసు ద్వీపంలో మహిమాన్వితుడైన క్రీస్తును చూస్తున్నాడు. ఇప్పుడు ఆయన రొమ్మున ఆనుకున్నాడా? ఆయనను చూసి నిశ్చేష్టుడైపోయాడు. ఆయన పాదాల చెంత చచ్చినట్టు అలా పడిపోయాడు. మనం ఆయనను ముఖాముఖిగా చూచినప్పుడు మనకు ఎలాంటి అనుభూతి కలుగుతుందో ఊహించగలరా? యేసు మన స్నేహితుడుగదా! అవును ఆయన మన నేస్తం. మహిమలోని క్రీస్తును చూచినప్పుడు యోహానులాగా చచ్చినట్లు పడతాము. యోహాను 14:15 "నేను మీకు ఆజ్ఞాపించేవాటిని చేసిన యెడల మీరు నా స్నేహితులై ఉంటారు." యేసు స్నేహితులు ఆయనకు పూర్తిగా విధేయులు. ఆయన మహిమా సౌందర్యాన్ని తేరి చూడగలమా?

### భయపడకు

అయితే ఆయన అంటున్నాడు "భయపడకు" దేవుడు మనిషితో ఈ మాట అంటున్నాడు ''నీవేమి భయపడకు'' నాలుగు విధాలుగా ఆయన మనకు అభయమిస్తున్నాడు.


**(1) నేను మొదటివాడను, కడపటివాడను.** ఆయన దేవత్వం ఈ మాటలలో మనకు గోచరిస్తుంది. ఆయన నిత్యత్వం నుండి వచ్చాడు. తిరిగి నిత్యత్వంలోనికి వెళ్ళిపోయాడు. కీర్తనలు 90:2 ''పర్వతములు పుట్టకమునుపు, భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగ యుగములు నీవే దేవుడవు" ఆయనకు ముందు ఎవరూ లేరు. ఏది లేదు. ఆయన తరువాత కూడా ఎవరూ లేరు ఏది లేదు. ముందు నిత్యత్వం, వెనుక నిత్యత్వం అది ఆయన దేవత్వం. ఆయన మొదటివాడు కడపటివాడు.

**(2) జీవించేవాడను మృతుడనయ్యాను.** ఆయన మరణపునరుత్థానములు వివేచనాత్మకమైనవి. యేసు మరణపునరుత్థానములు నాకు నేరభావన నుండి పూర్తి విడుదలనిచ్చాయి. ఇక నన్నెవ్వరూ పాపి అనలేరు అంతే. రోమా 8:34 "శిక్ష విధించేవాడెవ్వడు? చనిపోయిన యేసుక్రీస్తు అంతే కాదు మృతులలోనుండి లేచినవాడు. దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడు మన కొరకు విజ్ఞాపన చేసేవాడు ఆయనే. యేసు నా కొరకు చనిపోయి తిరిగి లేచాడు. ఆయన నా పాపం కోసమే చనిపోయి నన్ను నీతిమంతుణ్ణి చేయడానికే తిరిగి లేచాడు. ఇప్పుడు నేను పాపినా? కానే కాదు నీతిమంతుణ్ణి ఇక భయపడటమెందుకు? ఆయన నా కోసం ఇప్పటివరకు విజ్ఞాపన చేస్తూనే ఉన్నాడు.

**(3) ఇదిగో యుగయుగములు నేను సజీవుడనై ఉన్నాను.** ఆయన ప్రస్తుతం నా పక్షముగా విజ్ఞాపన చేస్తున్నాడు. ఆయన తీర్పరి మాత్రమే కాదు విజ్ఞాపన కర్త. ఇప్పుడు ఈ క్షణంలో ఆయన తండ్రియెదుట మనకోసం విజ్ఞాపన చేస్తున్నాడు.

**(4) మరణముయొక్క పాతాళము యొక్క తాళపుచెవులు నా స్వాధీనంలో ఉన్నాయి.** తాళపు చెవులున్నాయంటే అది అధికారానికి సూచన. మరణించి తిరిగి లేచి మరణ పాతాళపు తాళపు చెవుల చేతచిక్కించుకున్నాడు. పాతాళమంటే గ్రీకు భాషలో హెడెస్. ఈ హెడెస్ మృతుల స్థలం. సమాధి కావచ్చు, మరణానంతరం ఆత్మ వెళ్ళే స్థలం కావచ్చు హెడెస్. మరణంభయం దేనికి? తాళపు చెవులు యేసు చేతిలో ఉన్నాయి ★

(సశేషం)



**- డా॥ దేవ దండల**

# కుమ్మరి - పాత్ర

**"నీవు లేచి కుమ్మరి ఇంటికి పొమ్ము"**
**యిర్మియా 18:1**

**మ**నం ఏ స్థితిలో పడివున్నామో గ్రహించి ఆ స్థితినుండి లేచి పరమ కుమ్మరియైన యేసయ్య దగ్గరకు వెళ్లి ఆయన పాదముల యొద్ద కూర్చోని కొన్ని విషయాలు నేర్చుకుందాం!!

దేవుడు మనల్ను నేల మట్టితో చేశాడు. ఆదికాండం 3:7. తండ్రియైన దేవుడు పరమ కుమ్మరి. యెషయ 64:8. జిగట మంటితో మనము చేయబడ్డాము. యోబు 33:6 ఈ మంటి ఘటాలను మహిమైశ్వర్యంతో నింపాలని ఆయన కోరుతున్నాడు. కుమ్మరి పాత్రను చేసి విధానం గమనించడి. ముందుగా పొలంలోనుండి కొంత మన్ను తెస్తాడు. పొలం లాంటి ఈ లోకం నుండి కుమ్మరి ఇంటికి మట్టి వచ్చినట్టు దేవుని సన్నిధికి, దేవుని మందిరానికి రావాలి. అందుకే పేతురు భక్తుడు అంటాడు – చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి... అంటే లోకనుండి వేరుచేయబడి ప్రత్యేకించబడిన స్థితి.

ఈ మట్టి పెల్లగించటానికి, తవ్వటాని కుమ్మరి 'గునపం' అనే సాధనాన్ని వాడుతాడు. రెండంచులగల ఖడ్గంలాంటి దేవుని వాక్యంతో మన హృదయం గుచ్చబడాలి. దేవుని వాక్యమనే ఖడ్గం మనలో వున్న చెడుగును, మలినాన్ని పాపాన్ని ఒప్పింప చేయగా దేవుని సన్నిధికి మనము వస్తాము. కుమ్మరి గునపంతో త్రవ్వి కొన్ని మట్టిపెళ్ళలు తెస్తాడు. మన శరీరంలో కొన్ని మట్టిలాంటి పాపాలు ఉన్నాయి. అవి 15, ఏమిటవి? గలతీ 5:19 ***"జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, ఓక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు"*** ఈ శరీరకార్యాలన్నీ లోకానుసారంగా జీవించే ప్రతి వ్యక్తిలోనూ వుంటాయి. దేవుని వాక్యంతో గుచ్చబడినపుడు విరిగి, నలిగిన మనసు ఏర్పడి – మంచి నేలను పడే విత్తనం ఫలించినట్టు జీవితం ఫలవంతమవుతుంది. అప్పుడు 5. 22 లోని ఆత్మఫలాలు నీవు ఫలిస్తావు.

కుమ్మరి ఆ మట్టిని యింటికి తెచ్చి నీరు పోసి నానబెడతాడు. నీరు దేవుని వాక్యానికి సాదృశ్యమై వుంది. ***"నీ ఉపదేశము వానవలె కురియును. నీ వాక్యము మంచువలెను లేత గడ్డిమీద పడు చినుకుల వలెను పచ్చిక మీద కురియు వర్షమువలెను ఉండును."*** ఆ మట్టి నీళ్ళలో నానుతూ వుండగా దానిలో కఠినత్వం పోతున్నది. మనం కూడా దేవుని వాక్యం వినేకొలది మనలోని మూర్ఖత్వం, కఠినత్వం, పాపము పోయి, మృదువైన స్వభావం ఏర్పడుతుంది. ఎందుకంటే దేవుని వాక్యం మన నిజ స్థితిని



బయలుపరచి నిత్యత్వాన్ని గురించి మన పాపాన్ని గురించి, తీర్పును గురించి హెచ్చరించి, ఒప్పింపచేస్తుంది. అందుకే మనం అనుదినం దేవుని వాక్యం వినాలి, చదవాలి, ధ్యానించాలి.

### ప్రార్థన

తరువాత ఆ నానిన మట్టిని బాగా నలగ త్రొక్కుతాడు. శరీరాన్ని దేవుని మహిమ కోసం మనం నలగొట్టాలి. వాక్యము వినుట మట్టుకే కాక మోకాళ్ళ అనుభవం కలిగివుండి, ప్రార్థనలో నలగాలి. కుమ్మరి మట్టిని తొక్కుతూ అందులోని రాళ్లు, చెత్త చెదారం అంతా తొలగిస్తాడు. పశ్చాత్తాప ప్రార్థనలో మన రహస్య పాపాలు బయటపడతాయి. దేవుని వాక్యాన్ని మనం ధ్యానిస్తూ ఉండగా కీర్తన 1. 3 లో వలె 'నీటి కాలువల యోరను నాటబడిన చెట్టు వలె ఆకువాడక' ఉంటాము. అంటే మన సాక్ష్యం చెడిపోక, దానిని కాపాడు కుంటాము.

యేసయ్య నీటి బాప్తిస్మ తీసుకున్నాడు ఆయన నీటిలో తడిచిపోయాడు కదా అలాగే మనము కూడా 'ఆత్మ పూర్ణులం' కావాలి. వాక్యంలోని మాట ***'దాహముగొన్న వారాలారా! నీళ్ళ యొద్దకు రండి!'*** అని. ***'ప్రయాసపడే వారలారా, రండి!'*** అనే ఆహ్వానాలు.

### పరిశుద్ధత

కుమ్మరి నీటిని, మట్టిని ఆయన చేతుల్లోకి తీసికోని కలుపుతాడు. పాత, కొత్త నిబంధనల వాక్యం దేవుని రెండు చేతుల వలెవున్నాయి. కృపాధర్మ శాస్త్రాలు కూడా ఈ రెండు చేతుల్లా ఉన్నాయి. అవును రక్షించబడిన మనం దేవుని చేతిలో ఉన్నాం. ఆయన మనల్ను పవిత్రపరుస్తాడు. శుద్ధియైన ఆ మట్టిముద్దను సారెపై పెట్టి, సారె తిరుగుతూ ఉండగా తన చేతులతో దానికి రూపమును ఏర్పరుస్తున్నాడు. కుమ్మరి సారె మన జీవితయాత్ర! దేవుని చేతిలోనికి అంటే ఆయన చిత్తానికి మనం లోబడినపుడు మన జీవితాల్లో మనం ఏం కావాలని కోరుకున్నాడో ఆ ఉన్నత స్థాయికి చేరుతాం. అప్పుడు మనము దేవుడు వాడుకునే అర్హమైన పాత్రగా అవుతాము.

భక్త దావీదు 139 కీర్తనలో అంటున్నాడు 'నేను పిండము నైయుండగా నీ కన్నులు నన్ను చూచెను' ప్రియ పాఠకులారా, మనం మన్నుగా ఉన్నపుడే దేవుని మనల్ను చూచాడు, ప్రేమించాడు, ఓ రూపమిచ్చాడు.

### శ్రమల పుటము

. సరే! కుమ్మరి చేతిలో ఓ పాత్ర తయారయింది. అంతటితో వదిలేస్తే అది వాడుకోటానికి పనికి రాదు. ఆ పాత్రను అగ్నిలో కాల్చబడుతుంది. విశ్వాస జీవితంలో దేవుని వాక్యం మనకు కొన్నిసార్లు 'అగ్నివలె' ఉంటుంది. యిర్మియా 23. 29.

అంతే కాదు కొన్ని సార్లు అగ్నిలాంటి శ్రమలు వసాయి. ఈ అగ్ని పాత్రను ఏవిధంగా గట్టిపరుస్తుంతో మన జీవితంలో మనం ఎదుర్కొనే శ్రమలు మన విశ్వాసాన్ని బలపరుస్తాయి. తద్వారా మనకెంతో మేలు జరుగుతుంది. పేతురు భక్తుడు చెబుతాడు – నశించేపోయే సువర్ణం అగ్ని పరీక్షల వలన శుద్ధి అవుతుంది. అలాగే మన విశ్వాసం కూడా శుద్ధి అయి శ్రేష్టమయిన విశ్వాసమవుతుంది. దావీదు భక్తుడు చెప్పిన మాట – శ్రమ నొందియుండు నాకు మేలాయెను. అవును అగ్నిలాంటి పరీక్షలు, కష్టాలు, శ్రమలు, శోధనల్లోగుండా మీరు వెడుతున్నారు, సంతోషించి ఉల్లసించండి ఈ అగ్ని మీకు ఆశీర్వాదం కాబోతుంది! ఆమేన్, హల్లెలూయా!

### ఫలశృతి

ప్రియుడా, సోదరీ నీ జీవితం ఎలా ఉంది? పరమకుమ్మరి యేసయ్య చేతిలో నీవున్నావా? ఆయన దృష్టికి అనుకూలం గా నీ జీవితం ఉన్నదా? ప్రాముఖ్యమైన ప్రశ్న. నీవింకా ఆయనకులోబడక పోతే నీవైపే ఆయన తన చేతులు చాచి ఉన్నాడు. ప్రభువు ప్రేమ కౌగిలిలోనికి రా! రాతి గుండెను ఆయన మెత్తన చేస్తాడు. దేవుని సన్నిధిలో, దేవుని బిడ్డల సహవాసంలో ప్రత్యేకించబడిన జీవితాన్ని కలిగివుంటావు. యేసయ్య రక్త ప్రోక్షణ, పరిశుద్ధాత్మ నింపుదల నిన్ను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపిస్తాయి. శరీర కార్యలు మటుమాయమై, దేవుని మహిమ కోసం ఆత్మ ఫలాలు ఫలిస్తావు. రోజు, రోజుకూ ఆయన నిన్ను తన స్వారూప్యంలోనికి మార్చుతాడు.

నేడే ఆ పరమ కుమ్మరి ప్రభువైన యేసు వద్దకు నీవు రావాలని నీ కోసం ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను. ఆయన నిన్ను శుద్ధి చేస్తాడు, తన ఆత్మతో నింపుతాడు! అద్భుత దీవెనలు నీపై కుమ్మరిస్తాడు.

ప్రభువు నిన్ను సమృద్ధిగా దీవించి, ఆశీర్వదించును గాక!



బ్రదర్.ఏసన్న

# హత్తుకొని ఎత్తుకొనును

**ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే; తల వెంట్రుకలు నెరయువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే. నేనే చేసియున్నాను, చంక పెట్టుకొను వాడను నేనే, నిన్ను ఎత్తికొనుచు రక్షించువాడను నేనే (యెషయా 46:4).**


పై వాక్యాన్ని గమనిస్తే దేవుడు తన ప్రజలను వారి జీవిత ప్రారంభమునుండి ముగింపువరకు ఎత్తుకొని, చంకన పెట్టుకొని రక్షిస్తున్నాడని చెప్పవచ్చు. బైబిలులో ఆయాచోట్ల దేవుడు తన బిడ్డల రకరకాల భారాలను మోయుచున్నాడని వ్రాయబడింది. అయితే ఈ చోట ఒక ప్రత్యేకమైన శైలిలో దేవుడు మన భారాలను మాత్రమే కాదు; మనలను కూడా మోస్తానని సెలవిస్తున్నాడు. ఈ లోక దేవతలను, దేవుళ్ళను ఎడ్లు మోస్తున్నాయి, మనుష్యులు మోస్తున్నారు. రథాలు మోస్తున్నాయి, కానీ వాటిని ఎవరు మోసినా, ఏమి చేసినా అవి పొరపాటున కూడా వీరి మనవి ఆలకించవు. వారి హృదయాలలోని వేదనను తీర్చవు. కారణం అవి చూడలేవు, వినలేవు, మాట్లాడలేవు. అవి వట్టి బొమ్మలు మాత్రమే. అయితే మనదేవుడు తన ప్రజలతో మోయించుకునేవాడు కాదు. తానే వారిని ఎత్తుకొని మోస్తాను అని చెప్తున్నాడు.

జీవముగల దేవుడు మనలను ఎత్తుకొని ఎలా మోస్తాడో పరిశుద్ధగ్రంథములో వ్రాయబడిన కొన్ని సంభవాల ద్వారా తెలుసుకుందాము.

## గొఱ్ఱెల కాపరి

**గొఱ్ఱెలకాపరివలె ఆయన తనమందను మేపును, తన బాహువుతో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును (యెషయా 40:11).** సృష్టికర్తయైన దేవుడు తనను నమ్మిన ప్రజలను యెదకు ఆనించుకొని మోయుచున్న అనుభవము, దేవుని ప్రేమను వారియెడల ప్రత్యక్షపరుస్తుంది. గొఱ్ఱెల కాపరి పాలిచ్చువాటిని మెల్లగా నడిపించునట్లుగా, నడవలేని వాటిని భుజాన ఎత్తుకున్నట్లుగా యేసయ్య తనను సమీపించిన వారికి ఆయన ప్రేమను కనికరమును ప్రత్యక్షపరచి, అన్ని విషయాలలో తోడుగా ఉండి శ్రమలలో సైతం ఆనందాన్ని అనుగ్రహిస్తాడు.

యేసయ్య శత్రువులచేతికి అప్పగించబడే కాలము సమీపమైనప్పుడు ఆయన – మీలో ఒకడు నన్ను అప్పగించునని చెప్పాడు. అందరూ నేనా! నేనా!! నేను కాదుకదా ప్రభువా! అంటున్నారు. యేసయ్యను అప్పగించువాడెవడో తెలుసుకోవాలనే కోరిక మొదట పేతురులో కలిగింది. అయితే అతనికి ఆయనను అడుగుటకు ధైర్యము చాలలేదు. అందుకనే పేతురు యోహానుతో అతడెవరో యేసయ్యను అడిగి తెలుసుకోమన్నట్లుగా సైగచేసాడు. రొమ్మున ఆనుకొని ఉండే అనుభవము ప్రేమను ప్రత్యక్షపరుస్తుంది. ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని పూర్ణశాంతి గలవానిగా కాపాడుదునని సెలవిచ్చిన దేవుడు; తనమీదనే సంపూర్ణముగా ఆనుకొని



ఆయన ప్రేమకు పాత్రుడైన యోహానుకు మరుగైయున్న సంగతులను బయల్పరచాడు.

అంతలో **యోహాను - ప్రభువా వాడెవడని ఆయనను అడిగెను. అందుకు యేసు - నేనొక ముక్క ముంచి ఎవనికిచ్చెదనో వాడే అని చెప్పి దానిని ఇస్కరియోతు యూదాకు ఇచ్చెను ... (యోహాను 13:21-26).**
గమనించండి! యోహాను యేసుప్రభువు రొమ్మున ఆనుకొనియున్న శిష్యుడు. అతడు అన్ని విషయాలలో యేసుప్రభువు మాటకు విధేయత చూపినవాడు, కనుకనే యేసయ్య అతనిని మిక్కిలి ప్రేమించాడు. అందుకే ఆయన సిలువేయబడినప్పుడు తనను సమీపించిన తల్లియైన మరియకు యోహానును చూపి - ఇదిగో నీ కుమారుడని చెప్పి ఆమెను అతనికి అప్పగించెను.

**తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించియున్నాడు (యోహాను 3:35)** లో చెప్పబడినట్లు తండ్రియొక్క సమస్త ఆశీర్వాదాలకు కుమారుడు వారసుడు గనుక ఆ కుమారుని హత్తుకొను వారికి సర్వసమృద్ధి కలుగుతుంది. జ్యోతిర్మయుడగు తండ్రియొద్ద నుండి ప్రతి ఈవియు తన కుమారుని ప్రేమించువారికి అనగా ఆయనమీద ఆనుకొనువారికి అనుగ్రహింపబడును. మరి మీరు యేసయ్యను హత్తుకొనేవారుగా ఉన్నారా? ఆయన మిమ్మును గొఱ్ఱెల కాపరి వలె మోయాలని కోరుకుంటున్నాడు.

### పక్షిరాజువలె...

**పక్షిరాజు తన గూడురేపి తన పిల్లలపైన అల్లాడుచు రెక్కలు చాపుకొని, వాటిని పట్టుకొని తనరెక్కలమీద వాటిని మోయునట్లు యెహోవా నిన్ను నడిపించెను (ద్వితీ. 32:11).** పక్షిరాజు తన పిల్లలకొరకు గూడు మెత్తగా తయారుచేసి క్షేమంగా ఉంచాలనుకుంటుంది. పిల్లలు ఎంతకాలమైనా ఎగురకుండట గమనించి వారికి ఎలా ఎగరాలో, ఆహారం ఎలా సంపాదించుకోవాలో నేర్పించాలని కోరుకున్నదై, తాను సిద్ధపరచిన గూడును తానే చెదరగొడుతుంది. అప్పుడు పిల్లలు తన రెక్కలమీదకు రాగా వాటిని మోసుకొని ఉన్నత స్థలాలకు వెళ్ళి అక్కడ రెక్కలు విదిలిస్తుంది. అవి పైనుండి క్రిందకు పడి భూమిని తాకబోతున్న సమయంలో మరలా వాటిని తన రెక్కలమీదకు చేర్చుకుంటుంది. ఇలా చేస్తు ఉన్నప్పుడు ఆ పిల్లలు నెమ్మది నెమ్మదిగా రెక్కలు విప్పి ఎగురుట నేర్చుకుంటాయి. అంటే పక్షిరాజు తన గూడును రేపుటలో ఉన్న ఒకే ఒక్క ఉద్దేశం; తన పిల్లలు ఉన్నత ప్రదేశాలలో సంచరించి తమ ఆహారాన్ని తామే సంపాదించుకోవాలని కోరుకొనుటయే! యేసయ్యను నమ్ముకున్న మీరు పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడుట ద్వారా మాత్రమే ఉన్నత అనుభవాలను సంపాదించుకొనగలరు. దేవుడు తన పిల్లలు క్రమక్రమముగా అన్ని విషయాలలో వర్ధిల్లేవారుగా ఉండాలని కోరుకుంటాడు. అందుకే ఒక్కోసారి అది నీకు శ్రమ అనిపించినా, నిన్ను ఉన్నతమైన స్థితిలో ఉంచాలనే ఆలోచనతోనే దేవుడు అనుమతిస్తాడు. పరిశుద్ధాత్మలో నీవు ఆనందిస్తున్నప్పుడు నీవు పక్షిరాజువంటి దూరదృష్టి గలవాడవవుతావు.

### కన్నతండ్రివలె...

**సంఖ్యాకాండము 11వ అధ్యాయములో ఒక సంభవాన్ని గమనించండి. దేవుడు మోషేతో - పాలిచ్చిపెంచెడు తండ్రి పసిపిల్లను మోయునట్లు నీవు ఇశ్రాయేలీయులను నీ రొమ్మున హత్తుకొని పొమ్మని చెప్పెను.** అప్పుడు మోషే - 'నేను ఈ ఈ జనమును గర్భమున ధరించితినా? నేను వీరిని కంటినా? ఈ జనులందరి భారము నామీద పెట్టనేల?' అని అడుగుచున్నాడు.

సాధారణంగా తండ్రి తన పిల్లలకు బుద్ధి చెప్తాడు, అవసరమైనప్పుడు శిక్షిస్తాడు. అంటే పిల్లలయెడల బాధ్యత కలిగి ఉండేవాడే తండ్రి. అతడు తన పిల్లలను క్రమశిక్షణలో పెంచడానికి ప్రయత్నిస్తాడు. వారు బాగుపడాలని ఆశిస్తాడు. అయితే తల్లి సాధారణంగా పిల్లలను గారాబం చేస్తుంది. ఆ ప్రేమ ఒక రోజున పిల్లలను చెడు నడతలు నడిచేటట్లుగా చేసి, వారు శాపానికి దగ్గరవుతారు.

అందుకే దేవుడు మోషేను ఇశ్రాయేలీయులపట్ల తండ్రివలె బాధ్యత కలిగియుండమని హెచ్చరించాడు. మోషే దేవుడి హెచ్చరికను గైకొనక ప్రశ్నించినందువలన కనాను దేశాన్ని చూడగలిగాడే గాని దానిలో ప్రవేశించలేకపోయాడు. నా ప్రియమైన సహోదరులారా! మనము పరలోకాన్ని చూస్తే చాలదు! అందులో ప్రవేశించాలి. మారుమనస్సు పొందుటద్వారా పరలోకరాజ్యాన్ని చూస్తాము. నీటిద్వారా, ఆత్మద్వారా బాప్తీస్మము పొందితే పరలోకరాజ్యములో ప్రవేశిస్తాము. కనుక ఆత్మసంబంధమైన అనుభవాలలో కొనసాగేవారు దేవునితో ఐక్యత కలిగియుండి, ఉన్నతమైన అనుభవాలు పొంది, ఆయన ఒడిలో విశ్రమించే అనుభవాన్ని పొందుతారు.

**దేవుడు మిమ్మును ఆధ్యాత్మికంగా ఉన్నతమైన అనుభవాలలో నడిపించును గాక★**



ఆర్.ఎలూజై

# అర్ధవంతంగా కొనసాగిద్దాం!

రథానికి పూన్చిన మేలుజాతి అశ్వాలు అలవోకగా అడుగులు వేస్తుంటే, రాజనగరి పురవీధుల్లో రథం మెల్లగా పరుగులు తీస్తుంటే, అప్పటికే ఒక అద్భుతాన్ని కనులారా చూచిన నేపథ్యంలో, గమనాన్నే మైమరచిపోతున్న రథచోదకుని పెదవులపైన ఆనందగీతమొకటి అప్రయత్నంగానే ఆవిర్భవించింది. ఆ అద్భుతాన్ని అనుభవిస్తూ, రథమందు ఆశీనుడైయున్న అధిపతి అయితే ఆనంద పారవశ్యంలో తేలియాడుతూ జరిగిన విషయాలను అవలోకనం చేసుకోవడం ప్రారంభించాడు.

“దేవుజనుడు ఎంత అత్భుతమైన వ్యక్తిత్వం గలవాడు! ఈ ప్రాపంచక వస్తు విషయాదులన్నీ తనకు అత్యల్పమైనవే అనే విషయాన్ని ఎంత స్పష్టంగా తెలియజేశాడు! అయినా సరే! మనం అంతదూరం నుంచి తెచ్చినందుకయినా, ఏదైనా ఒక చిన్నబహుమతినయినా దైవజనుడు స్వీకరించి ఉంటే, అది మనకెంత ఆశీర్వాదకరంగా ఉండెదో కదా!” అంటున్న అధిపతి మాటలకు అవునన్నట్లు తలూపాడా రథచోదకుడు. ఆ అధిపతి చెబుతున్న బహుమతులేమీ సామాన్యమైనవి కావు. తమ దేశాన్నుంచి వస్తూ వస్తూ, ఇరవై మణుగుల వెండిని, ఆరువేల షెకెళ్ళ బంగారాన్నీ, పది జతల దుస్తులను తీసుకొని వస్తే, ‘అవేమీ అవసరం లేదు గానీ, నీవు నెమ్మది గలవాడవై వెళ్ళుము’ (2 రాజు 5:20) అంటూ ఆ అధిపతిని దీవించి పంపేశాడా దైవజనుడు.

### నయమానుకు స్వస్థత

ఇంతకీ జరిగిన విషయమేంటంటే, సిరియా దేశపు సైన్యాధిపతి అయిన నయమాను, ఒక దాసి చెప్పిన సాక్ష్యాన్ని విని, గొప్ప బహుమతులు తీసుకుని, ఇశ్రాయేలు రాజు వద్దకు వచ్చి, ఆపైన ప్రవక్తయైన ఎలీషాను దర్శించుకుని, ప్రవక్త సూచించిన రీతిగా (చెప్పిన వెంటనే చేయకపోయినా) యోర్దాను నదిలో ఏడుమార్లు మునిగి లేచేసరికి అతనికి కలిగిన కుష్ఠరోగమంతా చిటికెలో మాయమైపోయింది. కృతజ్ఞత నిండిన హృదయంతో వెనుకకు తిరిగివచ్చి, తాను తెచ్చిన బహుమతులు స్వీకరించాలని అతడు ఎంత బ్రతిమాలినా, ప్రవక్త ఒప్పుకొనక పోవడంతో, నయమాను హృదయం కదలించబడింది. కానుకలతో మాత్రమే దేవునికి కృతజ్ఞత చెల్లించలేమనీ, బంగారు వెండి బహుమతులు దేవునికీ, దేవుని సేవకులకూ తృణప్రాయమనీ, దేవునికి హృదయాన్ని అర్పించడమే ప్రాముఖ్యమనీ గ్రహించిన నయమాను ‘యెహోవా దేవునికి తప్ప మరి ఏ ఇతర దేవతలకు బలి అర్పించను’ (2 రాజులు 5:17) అనే స్థిరమైన తీర్మానం తీసుకుని వెనుతిరిగాడు.

### గెహాజీకి రోగం

అయితే అక్కడే ఉండి, ఇదంతా గమనిస్తున్న ప్రవక్త శిష్యుడైన గెహాజీకి మాత్రం చాలా విసుగనిపించింది. చేతికొచ్చింది చేజారిపోతుందను కున్నాడో, అందివచ్చిన అవకాశం వదులుకోవడం తప్పనుకున్నాడో, మేలుపొందిన వారిచ్చింది



స్వీకరించడంలో తప్పేముందను కున్నాడో, తర్వాతర్వాత దైవజనునికి నచ్చజెప్పు కోవచ్చను కున్నాడో గానీ, ఒక నిర్ణయానికి వచ్చినట్టు రథం వెనుక పరుగులు పెట్టడం ప్రారంభించాడు (2 రాజులు 5:21) ఆ తర్వాత నయమాను అతడిని చూడడం, రథం దిగి రావడం, అడిగిన దానికంటే రెట్టింపు వెండిని దుస్తులను ఇచ్చి సేవకులతో ఇంటివద్దకు పంపించడం, తీరా వెనుకకు తిరిగి రాగానే ఎలీషా వేదన చెందుతూ గద్దించడం, చివరకు నయమానును విడిచిపెట్టిన చర్మరోగం, గెహజీకి అతని సంతతికి సంప్రాప్తించడం, ఇత్యాది విషయాలు వేగంగా జరిగిపోయాయి. ఆ తర్వాత ఏలీషా గెహజీని క్షమించినట్లుగానీ, అతడిని బాగు చేసినట్లు గానీ, దైవగ్రంథంలో ఎక్కడా పేర్కొబడకపోవడం గమనార్హం.

## తిరిగిపోతున్న తీర్మానం

దైవగ్రంథంలోని ఈ వృత్తాంతాన్ని ధ్యానిస్తుంటే, ఒక విషయమెంతకీ అర్థం కాదు. 'ప్రవక్త వద్దని చెప్పింది గెహజీ తిరిగి తెచ్చాడే అనుకోండి. అంత మాత్రానికే అతడిని శపించాలా! మరి ఎన్నటికీ క్షమించకుండాలా! అసలు అంతకాని పనేంచేశాడతడు? ప్రవక్తతో కలసి పరిచర్య చేశాడు కదా! ఇతరుల అవసరతలు గ్రహించి, (2 రాజు 4:13-14) ప్రవక్తకు మంచి సలహాలిచ్చాడు కదా! (షూనేమీయు రాలికి కుమారుడు లేడని చెప్పిన వాడితడే) అంత సన్నిహితంగా ఉన్న వాని పట్ల ప్రవక్త అంత కఠిన వైఖరి అవలంభించాలా! పోనీ ప్రవక్త తీరే అంత అని అనుకుంటానికి వీలులేదాయే! ఆహారాన్ని విషమయం చేసిన వానిని కూడా క్షమించి కూరవంటను రుచికరంగా మార్చిన ప్రవక్త, (2 రాజు 4:41) వడ్డించమంటే వల్లపడదని ఎదిరించిన వానికి కూడా, దైవవాక్కును ఓపిగ్గా వివరించి, చెప్పింది చేసేలా కనువిప్పు కలిగించాడు. (2 రాజు 4:43) అంటేగాక నీళ్ళను మధురంగా చేసినవాడు (2:21) ప్రకృతి సిద్ధాంతాల్ని మార్చినవాడు, ఇనుమును నీటిపై తేలియాడ జేసినవాడు, (6:1) అందరినీ ఆప్యాయంగా చూసినవాడు, తనపైకి దండెత్తి వచ్చిన శత్రువులను కూడా క్షమించినవాడు (2 రాజు 6:21,22) అయిన ప్రవక్త, తెలిసో, తెలియకో ఒక చిన్న తప్పు చేసిన గెహజీని కూడా క్షమిస్తే ఎంత బావుండేది.' అని ఆలోచించడం మానవ సహజం. కానీ గమనించండి.

నయమాను తెచ్చిన ఆ బహుమతులను ప్రవక్త స్వీకరించకపోవడం చేతనే, 'యెహోవాను మాత్రమే సేవించాలి' అనే బలమైన తీర్మానాన్ని (2 రాజు 5:17) నయమాను తీసుకున్నాడు. ఆ తీర్మానంతో అతడు ముందుకు సాగుతూంటే, అసత్య ప్రేలాపనలతో గెహజీ అతడిని వెంటాడి వద్దన్నవాటినే ప్రవక్త తిరిగి కావాలని అన్నట్లు నమ్మబలికాడు. నయమానుకు ప్రవక్తపైనున్న నమ్మకాన్ని వమ్ముచేశాడు. ఆ విధంగా నయమాను తీర్మానం కొంచెమైనా బలహీనమయ్యేందుకు కారణమయ్యాడు. అసలు దేవుడు తప్ప ఇంకేమీ అవసరం లేదంటూ ప్రవక్తను వెంబడించిన గెహజీ, కాస్తంత వెండి బంగారాలకే తాను తీసుకున్న తీర్మానంలో నుంచి తొలగిపోవడమే గాక, ఇతరుల తీర్మానాన్ని కూడా బలహీన పరచిన వాడయ్యాడు గనుకనే ప్రవక్త అతడిని క్షమించలేకపోయాడని ఈ వృత్తాంతంలోనుంచి మనకు అర్థమవుతుంది.

## కోల్పోయిన సాన్నిహిత్యం

ఆ మాటకొస్తే, మోహానికి లోనై వ్రతభంగం గావించి భంగపడ్డ సంసోను, మొదట విశ్వసించి, సాక్ష్యమిచ్చి తదుపరి సందేహించి పరలోక రాజ్యంలో అల్పునికన్నా తక్కువ వానిగానే మిగిలిపోయిన బాప్తిస్మమిచ్చు యోహాను, యేసును వెంబడించి, చివరికాయనను అప్పగించిన ఇస్కరియోతు వంటి వారందరూ, తాము తీసుకున్న తీర్మానాలలో నుండి తొలగిపోయిన వారేననీ వారి నడవడికతో ఇతరులను తొట్రు పరచారనే, (అందుకే) తిరిగి దైవంతో పూర్వపు సాన్నిహిత్యాన్ని పొందలేక పోయారని దైవగ్రంథంలో తేటగా తెలియజేయబడింది.

చివరిగా మనమో విషయం గ్రహించాలి! తీర్మానం తీసుకోవడం విశిష్టమైనది. తీర్మానంలో నిలిచి యుండడం శ్రేష్ఠమైనది. వాటినుండి తొలగితే అది విశిష్టత శ్రేష్ఠతలను భ్రష్టత పాల్జేస్తుంది. విశ్వాస జీవితాన్ని కన్నీటి పాల్జేస్తుంది. స్వంతానికి, సమాజానికీ కన్నీటి కథల్నే మిగుల్చుతుంది. ఆనక ఆ కష్టాలు తీరినా, వాటిలోనే కడతేరినా, పూర్వపు వైభవం, గానీ సాన్నిహిత్యం గానీ సాధ్యం కావనేది ఈ వృత్తాంతాలలో నుంచి తెలుస్తుంది. అందుకే నేస్తం, ప్రభునితో చేసిన తీర్మానాలలో నిలిచిన వాని జీవితమే ప్రభు కంకితం! అది అర్థమైతేనే జీవితం అర్థవంతం! అందుకే ఆయనతో చేసిన తీర్మానాలలో నిలుద్దాం! విశ్వాసయాత్రను అర్థవంతంగా కొనసాగిద్దాం! ఆమేన్★

ప్రముఖ దైవజనురాలి
అద్భుత సాక్ష్యం



**- సిస్టర్ దార్ల అంశుమతిమేరి**

# నా గానము నీ కోసమే!

**'నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును.' యిర్మి 29:11**

నా పేరు అంశుమతి. ఒక మారుమూల గ్రామంలో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా, అల్లూరులో జన్మించాను. మా నాన్నగారి పేరు జాన్ ఐజక్ గారు మాది పెద్ద కుటుంబము. నలుగురు కుమార్తెలు, యిద్దరు కుమారులు. నేను పెద్ద కుమార్తెను. దైవ భయము, క్రమశిక్షణతో పాటు ప్రేమ భద్రతనిచ్చి మా తల్లిదండ్రులు శ్రద్ధతో పెంచారు. నన్ను చాలా గారాబముతో ప్రేమించేవారు. దైవసేవకు ప్రాధాన్యతనిస్తూ, మా నాన్న మా జిల్లాలోనే గవర్నమెంటు ఉద్యోగం చేసేవారు. నేను బాగా చదివి మా నాన్నకు సహాయపడాలని ఆశించే దాన్ని. మా నాన్న రోజుకు ముమ్మారు బైబిలు ధ్యానించే వారు. అంకిత భావంతో దైవ సేవ చేస్తూ మమ్మల్నందరినీ లోకాశాలకు లోక స్నేహాలకు దూరంగా పెంచారు.

## బాల్యము - విద్యాభ్యాసము

నా హైస్కూలు విద్యవరకు భక్తిలో జీవించాను. హయ్యరు సెకండరీ చదువు సమయంలో లోక స్నేహాలపై మక్కువ ఎక్కువయింది. క్రైస్తవ విలువలు కరువైన ఆ ప్రాంతంలో స్నేహితుల ప్రభావంతో సినిమాలు చూడడం మొదలు పెట్టాను. లోకస్తులతో ఏకమయ్యాను. అయితే మా తల్లిదండ్రుల ప్రార్థనా ఫలితంగా తిరిగి నేను క్రీస్తుకు దగ్గరయ్యాను. నా పాపాలన్నీ క్షమించగా క్రీస్తు నా రక్షకుడయ్యాడు. నా 16వ యేట పాటలు పాడు అనుభవం ప్రారంభమయింది. అప్పట్లో కాలేజీ వార్షికోత్సవము వేడుకలలో మాధుర్యంగా పాటలు పాడే నన్ను ప్రత్యేక గీతం ఆలపించమని కోరగా సినిమా పాట పాడాను. ఆ రోజు వేదికనలంకరించిన స్థానిక మినిష్టరు గారు, మిగిలిన ప్రముఖులంతా అభినందించారు. కాని నా విశ్వాసియైన నా స్నేహితురాలు నన్ను హెచ్చరించింది. ***" నీ స్వరం నీకు దేవుని ప్రత్యేక తలాంతుగా లభించిన వరం, అది క్రీస్తుకే అంకితము కావాలి. నీ స్వరంతో దేవుని మహిమపర్చాలి సుమా".*** ఆ తర్వాత రోజు క్రీస్తు సిలువ ధ్యానంపై పాటను పాడాను. దేవుని జ్ఞానాన్ని లోకం ఎన్నడూ వ్యతిరేకిస్తుంది గనుక మా కాలేజీ ప్రిన్సిపాల్ గారితోపాటు తోటి వారంతా అయిష్టత వ్యక్తము చేశారు. ఏది ఎట్లున్నా, దేవుడు నాకిచ్చిన ప్రత్యేక గాన మాధుర్యాన్ని గమనించిన శ్రోతలంతా ఎంతో హర్షం వెల్లడిచేసేవారు. అనేకుల అభిమానాన్ని పొందాను. గాయకురాలిగా నుండూ మ్యూజిక్ కళాశాలలో విద్యాభ్యాసం కొనసాగించాను. ఆఖరు సంవత్సరములో సంగీత ప్రదర్శనలో పాడే అవకాశము కలిగింది.

నాలోని భావాలన్నీ ప్రభువే నాలోనుండి పాట రూపంలో పలికించగా, నా గానంలో మాధుర్యాన్ని చవిచూచిన శ్రోతల ప్రశంసలతో నన్ను ముంచేశారు. జిల్లా కలెక్టరు గారు చాలా మెచ్చుకున్నారు.

నా గానం లోకస్తులను ఆనందించడానికి పరిమితం కారాదని దేవుని చిత్తమైనందున ఓ భయంకర శ్రమ ద్వారా దేవుడు నా జీవితాన్ని పరీక్షలకు గురిచేసి నన్ను కొత్త బ్రతుకులోకి మలిచాడు.

## అనారోగ్యము - సేవ పిలుపు

కాలేజీలో వేడుకలు ముగిసిన వెంటనే అకస్మాత్తుగా నాకు భయంకర వ్యాధి కల్గింది. అపస్మారక దశలో నన్ను మోసుకొని యిల్లు చేర్చారు. రోజు రోజుకి పేరు తెలియని రోగం వల్ల అస్థిపంజరంగా మారాను. బ్రతుకుతానన్న ఆశలేదు. డాక్టర్లు కూడా బ్రతకటం కష్టమని తేల్చారు. అది 1976వ సం॥ ఏప్రిల్ 8వ తేది నా పుట్టిన రోజు. అదే నాకు మరణదినం అవుతుందని భావించి దీనంగా దేవుని ప్రార్థించాను. ***"ప్రభువా, నా మరణానికి ముందుగా నాతో ఒక్కసారి మాట్లాడండి"*** అన్నాను. ప్రభువు నన్ను తాకారు. యెషయా 17,22 అధ్యాయాలు నాకు చూపించారు. ఆ క్షణం నుండి నా శరీరారోగ్యములో గణనీయమైన మార్పు కలిగింది. పరిశుద్ధాత్మ ఉనికి ద్వారా ఆయన మెల్లని స్వరం నన్ను సంపూర్ణ సేవకై అంకితము కావాలని కోరుచున్నట్లు సరిగ్గా గ్రహించాను.

లోకాశలు పూర్తిగా సమసిపోని కారణాన, నేను సంపూర్ణ సేవకు

అప్పగించుకోవడానికి భయపడి, ప్రార్ధన వాక్యము, దేవుని స్వరమును తప్పించుకోదలచాను. “నేను లేకుండా నీవేమి సాధించలేవు” యీ మాటలు పదే పదే నన్ను సంధించగా సంపూర్ణ సమర్పణ చేయాలని నేను చివరిగా నిర్ణయించుకున్నాను.

## సంపూర్ణ దైవ సేవకే నా జీవితం అంకితం

నా సంపూర్ణ సేవా నిర్ణయము చేసుకున్న సమయంలో మా నాన్నగారు కూడా సేవా నిర్ణయము చేసుకున్నారు. మా నాన్నగారు తన గవర్నమెంటు ఉద్యోగములో ఒక సంవత్సరము సెలవు ద్వారా విరామముగా దేవుని సేవ సకుటుంబముగా చేయాలని నిర్ణయించుకొని మా అందరి చదువులు ఆపివేసి సేవలో కొనసాగాము. మా పోషణ ఎలాగా అని ఆలోచించగా “యెహోవా ఈరే” దేవుడే చూచుకొనును అని నాన్న చెప్పారు. గ్రామ గ్రామాలకు కాలిబాటలో నాన్నగారితో అలిసిపోతూ ఆకలిలో కూడా పయనించాము. కొన్నిసార్లు బస్సు ప్రయాణానికి డబ్బులుండేవి కాదు. ఒకసారి మేము బస్సు ఎక్కి ప్రయాణం చేయదలిచాము. డబ్బులున్నాయా అని నేను నాన్నగారిని ప్రశ్నించాను. లేవు అన్నారు. కండక్టరు ముఖంలోకి చూడాలంటే సిగ్గుపడ్డాను. అంతలో అద్భుతంగా సైకిలుపై ఒక వ్యక్తి వచ్చి నాన్నగారి చేతిలో డబ్బులుంచి, దేవుడు ప్రేరేపించాడన్నారు. తలవంచి కృతజ్ఞతతో దేవుని స్తుతించాను. మరొకసారి బస్సులో వెళ్తున్న సమయంలో డబ్బులేదు. మా నాన్నగారు నడిరోడ్డుపై చేతిమైకు నాకిచ్చి పాట పాడి స్తుతించమన్నారు. మళ్ళీ చాలా సిగ్గుపడ్డాను. మా నాన్న చెప్పిన మాట నాకు చాలా జ్ఞాపకము. “అమ్మా, పాపము చేయుటకు సిగ్గుపడాలి గాని పాట పాడుటకు కాదు” అన్నారు. నేను పాట పాడగానే శ్రోతలు ఆనందంలో అభినందించేవారు. ఆసక్తిగా మా నాన్న సువార్త వినిపించేవారు. ఈరీతిగా బహిరంగంగా క్రీస్తు కొరకు పాటలు పాడి దేవుని ఘనపర్చు అనుభవం ఆరంభమయింది. ఆ సేవ బహుగా ఫలించి అనేకులకు ఆశీర్వాదకరంగా మారింది. నేడు మా తోబుట్టువులతో భూదిగంతాలు సువార్తనందించే ధన్యత కల్గిందంటే ఆ ఒక్క సంవత్సరం మా కుటుంబం త్యాగంతో సేవలో నమ్మకంగా ఉండడం. అదే మా విశ్వాసానికి పునాదిగా నిలిచిందని గ్రహించి ఆనందిస్తాను. సువార్త ప్రకటించు పాదాలు సుందరములు. క్రీస్తుకు సాక్షులుగా ఉండే భాగ్యము మా నాన్నగారి ద్వారా అందుకొని మేము అనుకరించాము.

## పరిశుద్ధాత్మాభిషేకము

అపో 1 : 8 ప్రభువు చెప్పిన మాట – మీరు కనిపెట్టాలి. శక్తిని పొందుతారు. భూదిగంతాలకు సాక్షులుగా వుంటారని స్పష్టంగా తేల్చారు. శక్తిని పొందుట అత్యవసరమైనదని విశ్వాసిగా గ్రహించాను. నాకీ అద్భుత ఆత్మాభిషేకానుభవంనకు ప్రోత్సహించిన భక్తుడు పాస్టరు ఫిలిప్పుగారు. వారి సందేశాలు మూడు దినాలు వినగా నాలో గొప్ప ఆత్మీయంగా ఉజ్జీవంతో సంచలనాత్మకంగా ఆత్మ కుమ్మరింపు అగ్నిజ్వాలల రూపములో నన్ను ప్రభావితం చేసింది. అన్య భాషలు మాట్లాడసాగాను. నా మాట విన్న వారికి ఆత్మ తాకిడి ద్వారా పశ్చాత్తాపము ద్వారా రక్షణానుభవం కల్గింది. దేవుని సేవకై ప్రత్యేకించుకున్న విశ్వాసులను బట్టి దేవుని ఘనపర్చాను. మా నాన్న గారికి భాషలు, ఆత్మ వంటి అనుభవం నచ్చేది కాదు. నన్ను ప్రశ్నించాలని ఆశించినంతలో, ఆ శక్తి ద్వారా ఆయనకు గ్రహింపు కల్గి సమ్మతించారు. మా నాన్నగారే నాకు మంచి గురువుగా ఉండి బోధించి, విశ్వాసంలో ధృడమైన పునాది వేసారు. నాకు ఆదర్శంగా నిలిచిన హీరోగా భావిస్తాను. ఆయనంటే అపరిమితమైన ప్రేమ గౌరవం ఉండేది. మా నాన్న ప్రతి విషయములో ప్రార్ధనపై ఆధారపడుట గమనించి ఆనందించాను.

1986లో ఆయన ఈలోక యాత్ర ముగించారు. కుటుంబంలో మాకు తీరని దుఃఖమయింది. ఆర్ధికంగా ఎలాంటి ఆధారం లేదు. ఎక్కడినుండో మనియార్డర్ రావటం వలన మా అవసరతలు తీరేవి. కాకుల ద్వారా దేవుని సేవకుణ్ని పోషించినట్టు దేవుడే మమ్ములను పోషించారు. కొంతకాలానికి నాన్న గారి ఉద్యోగం చెల్లికి వచ్చింది.

సేవలో ఎన్నో అనుభవాలు ప్రభువు మాకిచ్చారు. 2006లో అమ్మకూడా ప్రభువు సన్నిధికి వెళ్లిపోయింది.

అమ్మ, నాన్న ప్రభువు సన్నిధిలో ఉన్నారు. శరీరరీతిగా మాతోలేక పోయినా ప్రభువు సన్నిధిలో నిత్యరాజ్యంలో ఉన్నారు మరలా మేమంతా కలుసుకుంటామనేది మా శుభప్రద నిరీక్షణ!

గత మూడు దశాబ్దాలుగా దేవుని సేవకు సమర్పించుకుని కొనసాగుతున్నాను. ఒంటరిగానే అనేక దేశాలు, రాష్ట్రాలు దేవుని మహిమార్ధమై పయనించి, దర్శించి ప్రభువు సేవ చేశాను.

దేవుని మహాకృపలో సేవ ఎంతగానే ఆశీర్వదింపబడుతుంది. విస్తరించబడుతుంది.

దేవుడిచ్చిన ప్రతి తలాంతు, దీవెన, ఆశీర్వాదము ఆయన మహిమ కోసమే వినియోగించాలనేదే నా ఆశ, కోరిక. దైవాశీస్సులు. ★



ఆర్.జి.కేరోలిన్ సందీప్

# మంచి ముత్యం

ఒకరోజు సాయంత్రం సామ్ ఒక సముద్ర తీరాన నడుస్తూ ... ఎగసి పడే ఆ అలల్ని చూస్తూ... సృష్టిని ఆస్వాదిస్తూ.. ఈ అనంత సృష్టిని సృష్టించిన సృష్టికర్తను స్తుతించటం మొదలు పెట్టాడు.

అంతలో తన చూపును ఆకర్షిస్తూ ఒక దృశ్యం కనపడింది. దగ్గరకు వెళ్ళి చూశాడు. అది ఆకర్షణీయమైన ఒక ఆల్‌చిప్ప. తెరవటానికి ప్రయత్నించాడు. చివరకు సాధించి దాన్ని తెరచి అందులో ఒక అమూల్యమైన, విలువైన ముత్యాన్ని చూసి చాలా సంతోషించాడు. ఆ ఆల్‌చిప్పను గురించి తను చదివిన విషయాలన్నీ ఒక్కసారిగా తన మనసులో మెదిలాయి.

బ్రతికి ఉన్న ఆల్‌చిప్పలో పురుగు వున్నప్పుడు ఒక ఇసుక రేణువు అందులో ప్రవేశించి ఆ రేణువును లోపల ఉంచుకోలేక, దాని రాపిడికి ఆ పురుగు శరీరం గాయపడుతూ ఉంటే, లోపలికి వచ్చిన ఆ ఇసుక రేణువును బయటికి నెట్టలేక నొప్పిని భరిస్తూ, అలాగే తన శరీరంలోకి కలుపుకోవాలని ప్రయత్నిస్తూ, నెక్రే అనే ద్రవాన్ని స్రవిస్తూ తన శరీర లోపలి భాగానికి ఆ రేణువును తీసుకుని, ఆ పురుగు నెక్రే అనే పదార్థాన్ని ప్రవిస్తూ మరణిస్తుంది. ఈ ఇసుక రేణువును ఆ "నెక్రే" కప్పుతూ దాన్ని కొంత కాలానికి ఒక ముత్యంగా మార్చే ప్రక్రియ. ఈ విధంగా ఆల్‌చిప్పలోకి వచ్చిన ఆ జీవంలేని ఇసుక ఎలా ఆ చిప్పలో ఉన్న పురుగు జీవంతో ఒక ముత్యంగా మార్చబడుతుందో ఆలోచించాడు.

వెంటనే మత్తయి సువార్త 13:45,46 ''మరియు పరలోకరాజ్యము మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగినదంతయు అమ్మి దానిని కోనును." అన్న మాటలు తనకు జ్ఞాపకం వచ్చాయి. ఎన్నో విలువైన రాళ్ళు అయిన రత్నాలు, వజ్రాలుతో పరలోకరాజ్యన్ని పోల్చుతూ మనల్ని జీవం నుండి తయారయిన అమూల్యమయిన ముత్యంతో యేసుప్రభువు పోల్చారు.

మత్త 13:45,46 ఆ మాటలలో విలువైన ముత్యాలమైన నిన్ను, నన్ను కొనటానికి, ఇసుకరేణువులా ఎందుకు పనికి రాక నశించిన నిన్ను వెదకి రక్షించటానికి ఈ లోకానికి వచ్చారు. యోహాను 3:16 ఎవరైతే ఆయన యందు విశ్వాసముంచుతారో వారికి నిత్యజీవం ఇవ్వటానికి తన జీవాన్ని అర్పించారు. తన సమస్తాన్ని ధారపోసి సిలువలో తన రక్తాన్ని, మన కోసం ఆ శ్రమను భరించి, నొప్పిని సహించిన, ఆ యేసయ్యకు అమూల్యముత్యంగా మారుదాం. మట్టి అనగా ఆ ఇసుక రేణువును మంచి ముత్యంగా ఆ ఆల్‌చిప్ప మార్చగలిగితే, మంటితో చేసిన నిన్ను మహిమతో నింపి, ఆయన కొరకు ఒక అమూల్యమైన ముత్యంగా మార్చగలరు. దేవునికి స్తోత్రం ✶



# ప్రత్యేక వందనాలు

గత రెండు నెలలుగా స్పందన సంచికలలో విజయవాడ, శాంతి సువార్త మహోత్సవాలకోసం మా పాఠకుల ప్రార్థనా సహకారాన్ని కోరాము. ఎందరో ప్రియులు నమ్మకంగా ప్రార్థన చేస్తోన్నట్లు ఉత్తరాల ద్వారా, ఫోన్‌ల ద్వారా తెలియజేశారు. ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ మా ప్రత్యేక వందనాలు. అడిగేవాటికంటే, ఊహించే వాటికంటే అత్యధికంగా చేసే దేవుడు మన దేవుడు. ఈ సం॥ మా ఆత్మీయ తండ్రి ఆచార్య ఆరార్న్ గారు లేరు సభలు ఎలా జరుగుతాయో అని కొంచెం బాధపడ్డాను. 'నేను నీకు తోడుగా ఉన్నాను, భయపడకు' అంటూ ప్రభువు వాగ్దానమిచ్చాడు. ఈ సభలలో దేవుడు ఎన్నో అద్భుతాలు చేశాడు. మొదటి రోజు మధ్యాహ్నానికి మేఘాలు బాగా కమ్మాయి. యేసయ్య శక్తి భరిత నామంలో మేఘాలను గద్దించాము. సభ అయ్యేంతవరకూ వర్షం పడకూడదని యేసయ్య నామంలో ఆజ్ఞాపించాము. ప్రభువు మా విశ్వాసాన్ని ఘనపరచాడు. దైవజనులు యేసన్న గారు విపరీతమైన జ్వరం ఉన్నా ఆరోగ్యాన్ని లెక్కచేయక చివరి రోజు వచ్చి దేవుని వాక్యమందించారు. శరీరాన్ని ప్రభువు సేవలో వెలిగొట్టే దైవజనుడు బ్రదర్ ఏసన్న గారు. మొదటి రెండు రోజులు వాక్య పరిచర్య నేను చేయటానికి ప్రభువు కృపచూపాడు. ప్రతి రోజు రక్షణ కోసం పిలుపునిచ్చినపుడు ఎన్నో ఆత్మలు రక్షింపబడ్డాయి. దేవుని స్తోత్రాలు. రక్షణ తీర్మానం చేసుకున్నవారి కోసం, జరిగిన సేవ ఫలించటం కోసం ప్రార్థింపమనవి హాజరైన నాయకులకు, ప్రజలకు ప్రత్యేక వందనాలు. ఆత్మల సేవలో మీ సోదరుడు - దేవసహాయం దండల


బిషప్ పి.స్వర్ణన్ రాజు గారు


బిషప్ రక్షణానందం గారు


రెవ. డా॥ ఎబినేజర్ గారు


సువార్తగాయకులు.ఎ.ఆర్.పీటర్సన్


రెవ.ఎ.విశ్వప్రసాద్ గారు


రెవ.పాల్ రామబ్రహ్మం గారు


రెవ. డా॥ రాజన్న గారు


సాధు బెన్ని గారు



'ప్రభువా మమ్మును కరుణించుము' సమర్పణా ప్రార్థనలు

## దేవునికి మహిమకరంగా

# 2011 మే 20 - 22, విజయవాడలో జరిగిన శాంతి, సువార్త మహోత్సవాలు



సందేశమిస్తోన్న డా॥ దేవ గారు



ప్రభువు సన్నిధిలో పశ్చాత్తాప ప్రార్థనలు



సందేశమిస్తోన్న బ్రదర్ ఏసన్న గారు



హాజరైన జనసమూహము



రక్షణ సందేశమిస్తున్న డా॥ దేవ గారు




వేదికనలంకరించిన దైవజనులు



ప్రజలకోసం ప్రార్థిస్తున్న డా॥ దేవ





చిన్నబిడ్డల కోసం ప్రార్థిస్తున్న డా॥ దేవ



రక్షణకోసం వచ్చిన ప్రజలను
ప్రార్థనలతో దీవిస్తున్న బిషప్ స్వర్ణరాజుగారు

# AMG CHRISTIAN ASSEMBLY BIBLE COLLEGE

## Chilakaluripet, Guntur Dt.,

" మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి " మార్కు 16:15

## దైవ పిలుపు, సేవాసమర్పణ, నశించు ఆత్మల రక్షణకొరకు ఆశక్తిగల యౌవనస్థులకు శుభవార్త

గొప్ప దైవజనులు సు॥ డా॥ యస్. జాన్‌దేవిడ్ అయ్యగారిచే దేవుని ప్రణాళికతో స్థాపించబడి, డైరెక్టర్ రెవ. డా॥ అరుణ్ కుమార్ కంటి మహంతి గారిచే అభివృద్ధి పథంలో నడిపించబడుచూ గత 43 సం॥గా దైవ, మానవ సేవలో గొప్ప పరిచర్య చేయుచున్న ఎ.యం.జి ఇండియా ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన క్రిస్టియన్ అసెంబ్లీ బైబిల్ కళాశాల ఎన్నో సం॥లుగా సమర్పణ గల దైవసేవకులను తీర్చిదిద్దుచూ ఉన్నది. ఇట్టి కళాశాలయందు చేరుటకు ఈ క్రింది అర్హతలు గలవారు అర్హులు.





### అర్హతలు

1. 18 సం॥రాల వయస్సు
2. రక్షణ అనుభవము
3. దైవసేవకై పిలుపు - సమర్పణ
4. నశించు ఆత్మలపట్ల భారము



### ప్రత్యేకతలు

1. అనుభవజ్ఞులైన సెరంపూరు మరియు ఎ.టి.ఎ నుండి పట్టా పొందిన అధ్యాపకులతో శిక్షణ ఇవ్వబడును.
2. వేదాంత విద్యకు సంబంధించిన ఆధ్యాత్మిక పుస్తకాలు గల చక్కటి లైబ్రరి.
3. శిక్షణా కాలంలో ఉచిత భోజనం మరియు వసతి కల్పించబడును.
4. శిక్షణా కాలం తరువాత అర్హులైనవారికి సహాయం ఇవ్వబడును.



| బైబిల్ కోర్సులు | కాలపరిమితి | బోధన భాష | విద్యార్హతలు |
|---|---|---|---|
| B.Th (Bachelor of Theology) | 3 సం॥రాలు | తెలుగు & ఇంగ్లీష్ | 10వ తరగతి పాస్ |
| G.Th (Graduation of Theology) | 2 సం॥రాలు | తెలుగు | 10వ తరగతి పాస్ లేక ఫెయిల్ |

డైరెక్టర్, ఎ.యం.జి. ఇండియా ఇంటర్నేషనల్
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా – 522 616
ఫోన్ : 08647 254435, 254417, మొబైల్ : 9912181819



Visit our Website : www.amg.in, Email : info@amg.in

© amg graphics # 08647 - 25 44 35

మహిళ స్పందన



శ్రీమతి ప్రిస్కిల్లా పీటర్

# ముత్యము కంటే అమూల్యమైనది

సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో విలువైనది. స్త్రీలమైన మనల్ను దేవుడెంతో ప్రేమించి మనకు గొప్ప బాధ్యతను అప్పగించారు. గృహంలో, సంఘములో, సమాజములో ఎంత విలువైనదో కొన్ని విషయాలు ధ్యానిద్దాం! ప్రతిపురుషుని అభ్యున్నతి వెనుక ఒక్కో స్త్రీ ప్రార్థన, సహకారం వుంటుంది. దీనికి జాన్‌వెస్లీ, మార్టిన్‌లూథర్, అబ్రహాం లింకన్, సాధు సుందర్‌సింగ్ మొదలైనవారు ఉదాహరణలుగా నిలుస్తారు. ప్రతి క్రైస్తవ స్త్రీ తన జీవితకాలంలో తానున్న పరిస్థితులకు అనుగుణంగా కొన్ని పాత్రలను పోషించవలసి ఉంటుంది.

**భార్య**

సామెతలు 31:10,11 గుణవతియైన భార్య దొరుకుట అరుదు. అట్టిది ముత్యము కంటే అమూల్యమైనది, అని దైవలేఖనం సెలవిస్తుంది. భర్తకు అనుకూలంగా, సుబుద్ధితో, వివేకముతో నడుచుకోవాలి. చిన్న చిన్న విషయాలు భూతద్దంలో చూపి గొడవలు పడుతూ, ఇంట్లో శాంతి, నెమ్మది లేకుండా చేసే స్త్రీలు సమాజంలో ఎందరో ఉన్నారు. అయితే మనం క్రైస్తవ స్త్రీలముగా మన కుటుంబంలో అటువంటివి రాకుండా ప్రార్థనాపూర్వకంగా మన కుటుంబాలను జ్ఞానముతో, వివేకముతో కట్టుకోవాలి. (సామెతలు 12:4; 11:22)

**తల్లి**

సామెతలు 31:15-17 ఆమె చీకటితోనే లేచి తన యింటి వారికి భోజనము సిద్ధపరచును. స్త్రీలు ఉదయాన్నే లేచి తన యింటివారి సంరక్షణ చూచుట వారి బాధ్యత. ఈ దినాల్లో భార్యాభర్తలు ఉద్యోగాలు చేసుకుంటూ పిల్లలను సరైన రీతిలో పట్టించుకోని స్థితిలో వారిని చిల్డ్రన్ హాస్టల్‌లో వేసి తల్లిప్రేమను పంచి ఇవ్వలేని వారుగా అనేకులున్నారు. అలా కాకుండా బిడ్డల కోసం ప్రార్థించే తల్లిగా ప్రతీ తల్లి ఉండాలి. విలాప 2:19 తల్లి బిడ్డల కోసం అంగలార్చాలని బైబిల్ సెలవిస్తోంది.

చరిత్రను గమనిస్తే వారి పిల్లల కోసం ప్రార్థించి అనేకమంది ప్రార్థనాపరులైన స్త్రీలు మనకు దర్శనమిస్తారు. వారిలో సుసన్న వెస్లీ క్రైస్తవ తల్లులకు ఆదర్శమనే చెప్పాలి. ఆమె తన బిడ్డలు నిద్రపోతున్నప్పుడు అందరికోసం ఒక్కొక్కరి దగ్గర ఒక్కో పావుగంట వెచ్చించి, వారి తలలమీద చేతులుంచి ప్రార్థించేది. ఇందులో



ఆశ్చర్యమేముంది అనుకోవచ్చు. కానీ ఇది ఆశ్చర్యమే!! ఎందుకంటే ఆమెకు 19 మంది పిల్లలు. అందుకే వారిలో ఇద్దరు జాన్‌వెస్లీ, చార్లెస్ వెస్లీ ప్రపంచాన్ని తలక్రిందులు చేసే దైవజనులయ్యారు.

అంతే కాక స్త్రీకి దుబారా చేసే గుణము ఉండకూడదు. సామెతలు 31:16 తాను కూడబెట్టిన ద్రవ్యము పెట్టి ద్రాక్షతోట ఒకటి నాటించెను. తల్లి పాత్రలో ఈ పొదుపు చేసే స్వభావం ఎంతో ప్రాముఖ్యమైనది.

**కోడలు, అత్త**

రూతు 1:8; 9:16,17 బైబిలు గ్రంథములో మంచి సంబంధ బాంధవ్యాలు గల అత్తకోడళ్ళు నయోమి, రూతు. వీరు ప్రపంచంలోని ప్రతీ అత్తాకోడళ్ళకు ఆదర్శప్రాయం. ముఖ్యంగా కోడలు తన తరపు వారైనా, భర్త తరపు వారైనా ప్రతీ వారినీ ప్రేమతో ఆదరించే సహృదయం కలిగి వుండాలి. అత్తే తన కోడలిని ప్రేమించేదిగా, కోడలి మనసు గమనించేదిగా వుండాలి. హన్నావలె ప్రార్థించే మనసు అత్తగా స్త్రీ కలిగివుండాలి.

**సంఘంలో స్త్రీ**

1 తిమోతి 2:9,10 ఈ వచనములో పౌలు సంఘంలో స్త్రీ పాత్రను గురించి, స్త్రీ సంఘములో తగుమాత్రపు వస్త్రాలంకరణ కలిగి ఇతరులను ఆకర్షించేదిగా కాక దేవుని మహిమపరచేదిగా వుండాలని వివరించారు. పెద్దలను గౌరవిస్తూ, ప్రార్థనా పరులుగా జీవిస్తున్న స్త్రీలు సంఘానికి ఎంత దీవెనకరమో గదా! 1 పేతురు 3:12 మంచి గుణముతో, సాత్వికముతో వుండాలి. ఇది అక్షయమైన అలంకారము. 1 కొరింథీ 11:5 సంఘములో స్త్రీ ముసుగు వేసుకోవాలి. ఇది విధేయతకు సూచన. సంఘమునకు ప్రతి స్త్రీ సహకారిగా ఉండాలి. బైబిల్లోని మిర్యాము, ఎస్తేరు, మరియు పిలిప్పు కుమార్తెలు, మగ్దలేని మరియ, ఫీబే, ప్రిస్కిల్లా మొదలైన వారి జీవితాలు సంఘంలో స్త్రీ పాత్రను క్రమముగా నిర్వహించాలనుకునే వారికి ఆదర్శప్రాయం. వీరివలె మన వంతులో మనం పరిచర్యకు ప్రోత్సహించాలి. శరీర సంబంధంగా జీవించటం, కొండెములు చెప్పే గుణం, (1 తిమోతి 3:11) ఇటువంటి అవలక్షణాలు తొలగించుకోవాలి. సంఘంలో దీర్ఘప్రార్ధనలు చేసినా యింట్లో సమాజములో సరియైన సాక్ష్యము లేకుండా ఉంటే ఏ విధమైన ప్రయోజనము లేదు. స్త్రీ సంఘములో సమాజములో మంచి సాక్ష్యము కలిగి జీవించుటయే దేవుని చిత్తము.

**సమాజంలో స్త్రీ**

1 తిమోతి 2:13 అధికారుల కోసం, ప్రస్తుత రాజకీయ నాయకుల కోసం ప్రార్ధించేదిగా స్త్రీ వుండాలి. ఆకాశాన్నంటే ధరలతో, సామాన్య మానవుని మనుగడ సమాజంలో కష్టతనమౌతున్న ఈ దినాల్లో ఈ పరిస్థితులన్నిటిని మనం ప్రార్థనలో ఎత్తిపట్టాలి. మన దేశ ప్రజల రక్షణ కోసం, ఎంతో మంది యౌవన బిడ్డల రక్షణ, వారి భవిష్యత్తు కోసం, పెచ్చుమీరుతున్న పాపము యొక్క నిర్మూలన కోసం ప్రార్థించే బాధ్యత మనకు ఎంతైనా వుందని ఎస్తేరు జీవితం చూస్తే మనకు అర్ధమవుతుంది. పేదవారికి సాయపడటం, దీనులను ఆదరించడం, అనేది యేసయ్య మాటలు ద్వారా గాక... జీవితం ద్వారా అనేకులకు చూపే సాధనమని మనం గుర్తెరగాలి. క్రైస్తవురాలైన మదర్ థెరిస్సా దేశానికి ఎంతో సేవచేసింది.

సామెతలు 31:20 రాజైన లెమూయేలు మన బాధ్యతను గుర్తు చేస్తున్నాడు. స్త్రీలమైన మనకు దేవుడు ఎంతో ఆధిక్యత నిచ్చాడు. నేటిదినాల్లో స్త్రీ ఎన్నో రంగాల్లో రాణిస్తుంది. కలెక్టర్ నుండి కండక్టర్ వరకు క్రైస్తవ స్త్రీలు కూడా అనేక విధాలుగా దేశానికి సహాయపడుతున్నారు. దేశ అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. వారి సమర్ధవంతమైన కార్యనిర్వహణ మనకు ఆదర్శం. దేశానికి గౌరవం. దేవుని నామమునక మహిమకరం. అయితే దేవుడు మనకప్పగించిన ఈ బాధ్యతలను నమ్మకముగా నిర్వర్తించుట ద్వారా దేవుణ్ణి ఘనపరుద్దాం! స్త్రీల ఐక్యత వలన ఎంతో గొప్ప ఉజ్జీవం సంఘాలలో చూడగలం! గనుక స్త్రీ ఇంట్లో బాధ్యతతో సంఘములో విధేయతతో, సమాజములో సమానత్వముతో సామరస్యంగా జీవిస్తూ ప్రభువు రాజ్య వ్యాప్తిలో తన వంతు పాత్రను పోషిస్తూ, అనేకులను క్రీస్తు కొరక ఆకర్షించే సాధనంగా వుండాలని ప్రార్ధిస్తూ ముగిస్తున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక ✶

బైబిల్ స్టడీ

## బైబిలు మకరందము

# దేవునియందలి ఏకత్వము - పరిశుద్ధ త్రిత్వము

అనువాదం -
ఆచార్య ఆరార్కే మూర్తి,
ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి




*(ప్రత్యేక గమనిక - ఈ వ్యాసం మీరు చదువుతుండగా ఓ బైబిలు నోట్సు, పెన్, బైబిల్ సిద్ధంగా వుంచుకుని ఈ వచనాలన్నీ మీ బైబిల్‌లో చదువుకుంటూ ధ్యానించండి. సమృద్ధి ఆశీర్వాదాన్ని, బైబిలు జ్ఞానాన్ని మీరు స్వీకరిస్తారు)*

### దేవుని యందలి సమైక్యత

*"ప్రభువైన యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మీకందరికి తోడై యుండును గాక!"*
*2 కొరింథీ 13:14*

బైబిలు స్పష్టంగా చెబుతుంది **దేవుడొక్కడే**. ఆయన అద్వితీయుడు. ఆయన అందరికి ప్రభువు. దేవుని ప్రత్యక్షం లేఖనాలలో ప్రత్యేకంగా కనబడుతుంది. మరో దేవుడు లేడు, ఇది క్రైస్తవ విశ్వాస సూత్రం. ఈ అద్వితీయ దేవుడు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అనే మూడు వ్యక్తిత్వాలు కలవాడు. ముగ్గురు కలిసి ఒకే వ్యక్తి. దేవత్వమందు సమైక్యత ఉన్నది. ఇది లేఖనాలలోని గంభీర సత్యం.ఒకే దేవుడు మూడు వ్యక్తిత్వాలు. త్రిత్వము అనేది ఒక సిద్ధాంతం కాదు. దేవుని ప్రత్యక్షం. త్రిత్వభావన విశ్వాసికి గొప్ప దీవెన. దేవుని యందలి విశ్వాసానికి ఇది ప్రాతిపదికమైన ఆధారం.

### దేవుని యందలి ఏకత్వం

1. **దేవుడొక్కడే** అని లేఖనం స్థిరపరుస్తుంది. ఆదియందు దేవుడు.. ఆది 1:1 నీదేవుడైన యెహోవాను నేనే. నిర్గమ 20:2 మన దేవుడైన యెహోవా అద్వితీయుడైన యెహోవా. ద్వితీ 6:4 ఆయన తప్ప మరి ఏ దేవుడు లేడు 1 రాజులు 8:60. యెహోవాను నేను మరి ఎవరికి నా మహిమను ఇవ్వను. యెషయా 42:8. నేను తప్ప మరొక దేవుడు లేడు. యెషయా 44.6. మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. మార్కు 12:29. సత్యదేవుడవైన నిన్ను ఎరిగి ఉండటమే నిత్యజీవం. యోహాను 17:3. మనకు ఒకే దేవుడున్నాడు 1 కొరింథీ 8:6. దేవుడొక్కడే గలతి 3:20. ఆయన మధ్యవర్తి 1 తిమోతి 25 దేవుడొక్కడే అని నీవు నమ్ముతున్నావు. యాకోబు 2:19. దేవుడు ఒక్కడే అని ఈ వచనాల సారాంశం.

**2) దైవత్వంలోని ఏకత్వము యొక్క స్వభావము.**

ఇది సత్య సిద్ధాంతం. అంతేకాదు సిద్ధాంత సత్యం. దేవత్వంలో త్రిత్వం ఒక భాగమై ఉన్నది. దేవుడు ఒక్కడే ఆయన మన తండ్రి ఆయన కుమార పరిశుద్ధాత్మలయందు ప్రత్యక్షమవుతున్నాడు. దేవుడే మనకీవిధంగా తననుతాను బయలు పర్చుకుంటున్నాడు

ఎ) పాతనిబంధన హీబ్రూ బాషలో 'దేవుడొక్కడే' అన్నపుడు, త్రియేక దేవుడు అని అర్థమిస్తున్నది. ఆదికాండం 2:24. 'వారిద్దరు (భార్యభర్తలు) ఏకశరీరం'. ఆదికాండం 11:6. 'ఇదిగో జనము ఒక్కటే'.

బి) కొత్త నిబంధన గ్రీకు బాషలో 'దేవుడు' అన్నపుడు, త్రిత్వములో ఏకత్వము స్ఫురిస్తున్నది. 1 కొరింథీ 3:6-8. 'నాటేవాడు, నీళ్ళు పోసేవాడు ఒక్కడే'. 1 కొరింథి 12:13లో 'ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందాము' అని పేర్కొనబడింది. యోహాను 17:22-23లో ప్రభువు ప్రార్థించాడు. 'మనము ఏకమై ఉన్నలాగున' అన్నాడు.

సి) యోహాను 1:1-2 'వాక్యం దేవుని వద్ద ఉన్నాడు. వాక్యము దేవుడై ఉన్నాడు' 'ఆయన ఆదియందు దేవుని వద్ద ఉన్నాడు'. ఈ వచనాలు దేవుని యందలి ఏకత్వాన్ని అందలి వ్యక్తిత్వాలను విశదపరుస్తుంది.

**3) దేవుని నామములు వాటి అర్థాలు**

పాత నిబంధనలోని ప్రాముఖ్యమైన దేవుని నామములు మూడు, అవి -

**(1) యెహోవా,** స్వయంభవుడు. 'ఉన్నవాడను

అనువాడను'. నిర్గ 3:14 తనంతట తానే ఉన్నవాడు. దేవునికి, మానవునికి మధ్యగల సంబంధాన్ని తెలియజేయటానికి సాధారణంగా ఈ పేరు వాడబడింది. ప్రాముఖ్యంగా విమోచనలో! నిర్గమ 34:5-7. యెహోవా లేక ప్రభువు, దేవుడు అన్నప్పుడు **(ఎ)యెహోవా - యీరే** ప్రభువే చూచుకుంటాడు. ఆది 22:14. **(బి) యెహోవా - రాఫా** స్వస్థపరిచే ప్రభువు. నిర్గమ 15:26 **(సి) యెహోవా - నిస్సీ** ప్రభువే మన ధ్వజము. నిర్గమ 17:8-15 **(డి)యెహోవా - షాలోం** ప్రభువే మన శాంతి, సమాధానము. న్యాయా. 6. 23-24. **(ఇ)యెహోవా - రోహి** ప్రభువే నా కాపరి. కీర్తన 23:1 **(ఎఫ్)యెహోవా - సిద్కెను** ప్రభువే మన నీతి. యిర్మియా 23:6 **(జి) యెహోవా - షమ్మా** ప్రభువు ఈ స్థలంలో ఉన్నాడు. యెహె 48:35

**2. ఎలోహిమ్** ఈ పేరు బహు వచనంలో ఉంది. పాత నిబంధనలో దేవుడు ఈ పేరుతోనే పిలువబడ్డాడు ఈ పేరుకు అర్థం శక్తిమంతుడు. భయపడవలసిన వాడు. పూజింపదగినవాడు. తన నిబంధనల విషయంలో నమ్మదగినవాడు. ఆది 1:26

**3. అదోన్(అదోనాయి)** - దేవత్వంలోని ఈ పేరు తరచూ మనకు వినబడతాయి, దాని మూల అర్థము 'యజమాని'. , దేవుడు సర్వాధికారి, సర్వాధిపతి అని వివరిస్తుంది.

కొత్త నిబంధనలో **తండ్రి కుమార పరిశుద్ధాత్మ** అనే త్రియేకనామంలో సంపూర్ణ దైవత్వం బయలుపర్చబడింది. 2 కొరింథీ 13:14

## పరిశుద్ధ త్రిత్వము

### *1) పరిశుద్ధ త్రిత్వము యెక్క స్వభావము*

పరిశుద్ధ త్రిత్వము అనే అంశాన్ని గ్రహించేటప్పుడు మనము బయలుపరచబడిన గొప్ప మర్మములను తెలసుకుంటున్నాము. పరిమిత జ్ఞానం కలిగిన మానవుడు దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యాన్ని అంత సులువుగా అర్థంచేసుకోలేడు. త్రిత్వము వాక్యనుసారమైన సత్యము నిర్వివాదమైనది. త్రిత్వము హేతుబుద్ధికి మించినది. గాని విరుద్ధమైనది కాదు. త్రిత్వభావన మనలను అధికసత్యము లోనికి, సర్వసత్యములోనికి నడిపిస్తుంది. మనం విశ్వాసంతో విధేయతతో ఈ వాక్య సత్యాన్ని గ్రహించాలి. దేవత్వమునందు వ్యత్యాసాలున్నాయా? అంటే వ్యక్తిత్వాన్ని బట్టి కాదుగాని వారి ప్రత్యేక కార్యాలను బట్టి తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అని వేరుగా పిలువబడుతున్నారు. అయినా ఈ ముగ్గురి ఉద్ధేశం ఒకటే కార్య నిర్వహణలో చక్కని వ్యక్తిత్వ సమ్మేళనము త్రిత్వములో కనబడుతున్నాయి.

### *2) పా. ని. లోనే పేర్కొనబడిన దేవత్వములోని త్రిత్వము*

ఎ) సృష్టిక్రమమును వివరిస్తున్నప్పుడు ఆది 1:1, 26, 3:22. దేవుడు అనే మాటకు బహువచనం వాడబడింది. దేవుడు ఎలోహిమ్ అని పేర్కొనబడ్డాడు.

బి) కీర్తనలు 2:2 లో యెహోవా తన మెస్సీయాతో మాట్లాడుతున్నాడు. (వ. 6) కుమారుడు వెల్లడి చేస్తున్నాడు 'యెహోవా అన్నాడు నీవు నా కుమారుడవు'. 2:7

సి) యెహోవా, యెహోవా సేవకునికి, యెహోవా దూతకు కొన్ని వచనాలలో భేదం కనబడుతున్నది. 'యెహోవా దూత' అనే మాట త్రిత్వములోని రెండో వ్యక్తికి చెంది వున్నది.

డి) పాత నిబంధనలో దేవుని మందిరపు లోపల భాగం 'అతి పరిశుద్ధ స్థలమని' పేర్కొనబడింది. అది 'పరిశుద్ధుని' స్థలమని పేర్కొనబడింది. దేవాలయ దర్శనం యెషయా 6:3-8లో దేవుని మహా దూతలు అనగా సెరాపులు గాన ప్రతిగానాలు చేస్తూ 'సైన్యములకు అధిపతియగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు' అని నినాదాలు చేస్తున్నారు. దైవత్వ మందలిత్రిత్వాన్ని, వారి ఏకత్వాన్ని వారు గుర్తించారు. దేవుడు ప్రవక్తతో 'నేను ఎవరిని పంపేది? మా నిమిత్తము ఎవరు వెడతారు?' అన్నప్పుడు దేవుని వ్యక్తిత్వంలోని త్రిత్వం కనబడుతున్నది.

ఇ) యెషయా 11:1-3 యెష్షయి మొద్దు నుండి చిగురు పుడుతుంది అని కుమారుని గురించి మొదటి వచనంలో చెప్పబడింది. యెహోవా ఆత్మ అని రెండో వచనం, యెహోవా కుమారునికి ఇంపైన సువాసన అని మూడో వచనంలో చెప్పబడింది.

యఫ్) యెషయా 42:1లో 'ఇదిగో నా సేవకుడు' అంటే కుమారుణ్ని గురించి తెలియజేస్తుంది. 'నేను ఆదుకొన్న' అనగా తండ్రి, 'అతని యందు నా ఆత్మను ఉంచి ఉన్నాను' అన్నప్పుడు పరిశుద్ధాత్ముడు.

జి) యెషయా48:16; 61:1-3; 63:9-10 దైవ త్రిత్వములోని వ్యక్తులను గూర్చి తేటగా వ్రాయబడింది. పంపబడిన వాడు ఒకడు. అభిషేకించ బడినవాడు ఒకడు, 'ఆయన సన్నిధి దూత' అంటే కుమారుడు ఒకడే. 'ఆయన ఆత్మ', 'యెహోవా ఆత్మ' 'ఆయన పరిశుద్ధాత్మ' అన్నపుడు పరిశుద్ధాత్ముడు తప్ప మరి వేరే కాదని గ్రహించాలి. ప్రభువైన యెహోవా అన్నప్పుడు తప్పక ఆయన తండ్రియైన దేవుడు. - దైవాశీస్సులు ★

(మిగతా వచ్చే సంచికలో)



**శ్రీమతి యన్.లిల్లీభాస్కర్**

# విశ్వాస చిన్నారులు

జీవగ్రంథములో పాత క్రొత్త నిబంధనలో వ్రాయబడిన ఇద్దరు చిన్నారులనుండి మనము నేర్చుకోవల్సిన పాఠము. పాతనింబంధనలో చిన్నారి పేరు వ్రాయబడలేదు గాని క్రొత్తనిబంధనలో చిన్నారి పేరు రోదే అని వ్రాయబడింది. ఈ ఇద్దరూ వయస్సులో చిన్నవారైనా విశ్వాసములో బాగా ఎదిగినవారు.

## ఇశ్రాయేలు చిన్నది

దోపిడిగాళ్ళైన సిరియన్లు ఇశ్రాయేలు దేశం మీదికి దండెత్తినపుడు అక్కడనుండి ఒక చిన్నదాన్ని బందీగా తీసుకొచ్చి సిరియరాజు సైన్యాధిపతియైన నయమాను భార్యకు పరిచర్య చేయడానికి నియమించాడు. నయమాను గొప్పవాడు, గౌరవనయుడు, మహా పరక్రమశాలి గాని కుష్టువ్యాధితో బాదపడుతూ ఉన్నాడు. ఈ చిన్నది అది గ్రహించి వారి యింటిలో ఒక బానిసగా పనిచేస్తున్నప్పటికి ఆ కుటుంబము పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిగా తన యజమానుడు కుష్టుపోగొట్టుకొని ఆరోగ్యముగా ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆశించింది. గనుక ఆ చిన్నది తన యజమానురాలితో “షోమ్రేనులో నున్న ప్రవక్త దగ్గర నా యేలినవాడుండవలెనని కోరుచున్నాను. అతడు నాయేలినవాని కుష్టురోగమును బాగుచేయునని” చెప్పింది. (2రాజు 5:3) తన యజమానుడు యజమానురాలు ఈ చిన్నదాని మాటకు ఎంతో విలువనిచ్చి తన మాటలు సత్యమని నమ్మారు. ఎందుకంటే వారు యింటిలో ఆమె ప్రవర్తనను గమనించి ఒక నమ్మకమైన పనికత్తెగా నిజదేవుని కుమార్తెగా గుర్తించిరి. అందుకే ఆ చిన్నదాని మాట ప్రకారము నయమాను ప్రవక్తయైన ఎలీషా దగ్గరకు వెళ్ళి స్వస్థత పొందాడు. అతని దేహము పసిబిడ్డ దేహమువలె మారిపోయింది. అప్పుడు నయమాను తన పరివారముతో కూడ దైవజనుడైన ఎలీషా దగ్గరకు వచ్చి అతని ముందర నిలిచి ఇశ్రాయేలులో ఉన్న దేవుడుతప్ప భలోకమంతటా మరోక దేవుడు లేడని ఇపుడు తెల్సుకున్నాను. ఆయనకు తప్ప ఇతర దేవతలకు దహనబలియైనను, మరి ఏ బలియైనను నేను అర్పింపనని” చెప్పాడు. 5:15,17

చూసారా ఒక బానిసపిల్ల మాటను నమ్మి అన్యుడును, మహాసేనాధిపతియు, పరాక్రమశాలియైన యనమాను మార్పుచెందాడు. ఇది ఎంత గొప్ప విషయము క్రైస్తవ బిడ్డలకు ఉండాల్సిన ముఖ్యలక్షణం ఇతరుల మేలు కోరడం. ఈ చిన్నది దేశం కాని దేశంలో తన ప్రజలు కాని ప్రజల యొద్ద ఉన్నప్పుటికి తన దేశంలో జరిగిన అద్భుత కార్యాలను దైవజనుడైన ఎలీషాను మరువలేదు. తన హృదయం



దేవుని శక్తితో నింపబడి విశ్వాసంలో స్థిరంగా ఉంటూ తాఉ ఎక్కడ ఉన్నప్పటికి ప్రభువు కొరకు ఒక సాక్షిగా ఉన్నది. ఈ చిన్నది దేవుని ఎరిగి ఆయనయందు భయభక్తులు కలిగి, దేవుని ప్రేమ కలిగినది. ప్రవక్తను గూర్చి సాక్ష్యమిచ్చి తన యజమానియైన నయమాను రక్షణకు కారకురాలయింది.

క్రీస్తు బిడ్డలమైన మనము ఎల్లప్పుడూ యెరూషలేము చిన్నదానివలే శత్రువులు సహా ప్రేమించి వారిని ఆయనతట్టు నడిపించేవారుగా ఉందాము. క్రీస్తు ప్రేమ కలిగిన వారే ఇటువంటి కార్యాలను చేయగలరు.

### రొదే


క్రొత్తనిబంధనలో వ్రాయబడిన చిన్నారి పేరు రొదే. హేరోదు రాజు క్రీస్తు సంఘములో కొందరిని హింసించి చెరసాలలో వేయించాడు. అందులో పేతురుకూడా ఉన్నాడు. ఆ మరునాడు పేతురును చంపించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇనుప ద్వారాలతో మూయబడిన చెరసాలలో సంకెళ్ళతో బంధింపబడిన పేతురు కాపలాకాస్తున్న సైనికుల బారి నుండి విడిపించబడుట మానవరీత్యా అసాధ్యం. అయితే ఆ సంఘమంతా మార్కు ఇంట కూడుకొని పేతురు విడుదలకొరకు అత్యాసక్తితో, ఏకమనస్సు ఏకాత్మతో రాత్రంతయూ విడువకుండా విశ్వాసముతో ప్రార్థిస్తూనే ఉన్నారు. వారి మధ్యనున్న చిన్నది మాత్రము వారికి భిన్నముగా కనపడుతుంది. ఈమె హృదయశుద్ధి గలిగి, ప్రభువు సన్నిధిని ప్రభవిస్తూ పేతురు వస్తాడనే గొప్ప విశ్వాసము నిరీక్షణతో ప్రార్థిస్తుంది. తన మనోనేత్రాలు తెరువబడి ఆమెదృష్టి ముఖద్వారమున తలుపువైపుకే కేంద్రీకరించి పేతురు రాకకై చూస్తుంది. అద్భుత రీతిగా పేతురు విడిపించబడి వారు ప్రార్థిస్తున్న యింటికే వచ్చి తలుపు తీయుమని తలుపు కొట్టాడు. రొదే ఇంతకుముందే పేతురు స్వరము విన్నందున ఆ స్వరమును గుర్తుపట్టి సంతోషముతో పేతురు తలుపు యొద్ద నిలుచున్నాడని అక్కడ ఉన్న వారందరికి చెప్పింది. ప్రార్థిస్తున్నవారు ఆ మాట విన్నారే గాని పట్టించుకోలేదు. రొదే మాటలు నమ్మక నీవు పిచ్చిదానవని కించపర్చారు. అయితే తాను చెప్పింది నిజమేనని ధృఢముగా చెప్పినప్పుడు వారు అతని దూత అన్నారు. పేతురు ఇంకా తలుపు తట్టుచున్నప్పుడు వారు తలుపు తీసి పేతురును చూచి ఆశ్చర్యపడ్డారు. (అ.కా 12:1-16)

చూశారా రొదే విశ్వాసము నిరీక్షణ ఎంత గొప్పవో. అత్యాసక్తితో ప్రార్థిస్తున్న విశ్వాసులు ఆమెను ఒక పిచ్చిదానిగా అనుకొని కించపరచినా తన విశ్వాసము సన్నగిల్లి బలహీనపడలేదు. తాను విన్నది చూచింది నొక్కి చెప్పే ఒక ప్రత్యేకమైన దేవుని బిడ్డగా కనపడుతుంది. వయస్సు చిన్నదైనప్పటికి విశ్వాసము నిరీక్షణలో ఉన్నతమైన వ్యక్తిగా నిలిచింది.

### బాలుని త్రోవ

మనమూ సమస్యలు వచ్చినపుడు ఇలా కూడికలు పెట్టుకొని విడుదల కొరకు ప్రార్థిస్తుంటాము. కాని దేవునికి దూరముగా ఉంటూ పెదవులతో ప్రార్థిస్తాము. అందుకే ఇట్టి నామకార్థపు ప్రార్థనలకు జవాబు రాదు. “నా పేరు పెట్టబడిన వారు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడు మార్గమును విడిచిన ఎడల ఆకాశమునుండి నేను వారి ప్రార్థన విని వారి పాపములను క్షమించి వారి దేశమును స్వస్థపరచెదను. (2దిన 7:14) అని సొలొమోను ద్వారా దేవుడు సెలవిస్తున్నాడు.

నేడు ప్రతి గృహములో, సంఘములో ప్రార్థనా సహవాసములలో ఇలాంటి విశ్వాసవీరులు లేవాలి. పాతనిబంధనలో ఇశ్రాయేలు దేశపు చిన్నది క్రొత్త నిబంధనలో రొదే అను చిన్నది చిన్నవయసునుండి దేవుని యందు భయభక్తులతో పెరిగారు కాబట్టి విశ్వాసము నిరీక్షణ, ప్రేమతో గొప్ప కార్యాలు చేసి దేవుని ఘనపరిచారు. ఈలాంటి విశ్వాస వీరులు లేవాలంటే ముందుగా బాల్యములోనే వారిని ప్రతి ఒక్కరిని దేవుని యందు భయభక్తులుతో పెంచాలి. ‘‘బాలుడు నడువవలసిని త్రోవను వానికి నేర్పించుము” సామె 22:6 “మీరు చెవియొగ్గి ఆయన నోటి మాటలను ఆలకించుడి. మీ కుమార్తెలకు రోదనము చేయనేర్పుడి. ఒకరికొకరు అంగలార్పు విద్యనేర్పుడి. వీధులలో పసిపిల్లలు లేకుండను రాజమార్గములో యౌవనులు లేకుండను, వారిని నాశనము చేయుటకై మరణము మన కిటికీలగుండా ఎక్కుచున్నది. మన నగరులలో ప్రవేశించుచున్నది’’ అని ప్రవక్తయైన యిర్మియా (9:20) యెహోవా మాటలు తెలియపరుస్తున్నాడు. దేవుని కుమారుడైన యేసు సిలువను మోస్తూ శ్రమలలో ఉండికూడ ఆయన నిమిత్తము దుఃఖిస్తున్న స్త్రీలను చూచి యెరూషలేము కుమార్తెలారా నా నిమిత్తము ఏడ్వకుడి. మీ నిమిత్తము, మీ పిల్లల నిమిత్తము ఏడ్వుడని చెప్పాడు. లూకా 23:28 మనము ఈ మాటలను ఆచరణలో పెట్టి మన బిడ్డల విషయం అశ్రద్దచేయక, ఆలస్యము చేయక గొప్ప భారము బాధ్యత కలిగి ఇశ్రాయేలు దేశపు చిన్నదానివలె, రొదే వలే మన బిడ్డల్ని పెంచుటకు పరిశుద్ధాత్మని సహాయము కోరుదాము. ఆమేన్★



# బైబిల్‌లోని పేర్లు వాటి అర్థాలు

**ఇటలి, ఇటలీ** = మధ్యధరా సముద్రమునందు యూరోపు ఖండములోని ఒక ముఖ్యమైన దేశము. దానికి రాజధాని రోమా పట్టణము – అ.కా 10ం:1; 18:2; 27:1,6; హెబ్రీ 13:24

**ఇత్తయి, ఈతయి** = దున్నువాడు లేదా నాతో కూడ ఉండుట.
1) రాజైన దావీదుయందు రాజభక్తిగల ఒక ఫిలిష్తీయుడు – 2 సమూ 15:19, 21,22; 18:2,5,12
2) దావీదు సైన్యమందలి పరాక్రమశాలియైన ఒక బెన్యామీయుడు – 2 సమూ 23:29 (ఈతయి) – 1 దిన 11:31

**ఇత్రా** = శ్రేష్టత లేదా సమృద్ధి. అబ్షాలోము సైన్యాధిపతియైన ఆమాశాయొక్క తండ్రి – 2 సమూ 17:25

**ఇద్దో** = అలంకరింపబడినవాడు.
1) రాజైన సొలొమోను ఉద్యోగస్థులలో ఒకని తండ్రి – 1 రాజు 4:14
2) లేవీ కుమారుడైన గెర్షోను వంశస్థులలో ఒకడు – 1 దిన 6:21
3) మనష్షే అర్థ గోత్రికులలోని ఒక ఇశ్రాయేలీయుడు – 1 దిన 27:21
4) రాజైన యరోబామును గూర్చి ప్రవచించిన ఒక ప్రవక్త – 2 దిన 9:29; 12:15; 13:22
5) ప్రవక్తయైన జెకర్యా తాత – ఎజ్రా 5:1; 6:14; జెక 1:1,7
6) నెహెమ్యాకాలమందలి ఒక యాజకుడు – నెహె 12:4,16
7) ఎజ్రా కాలమందలి ఒక నెతీనీయుడు – ఎజ్రా 8:17

**ఇబ్సాను** = సువాసన గలది లేదా ప్రసిద్ధమైనది. ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులలో ఒకడు – న్యాయా 12:8,10

**ఇభారు** = ఏర్పరచుకొనువాడు. యెరూషలేములో పుట్టిన దావీదు కుమారులలో ఒకడు – 2 సమూ 5:14-16; 1 దిన 3:6; 14:5

**ఇమ్నా, యిమ్నా** = దేవుడడ్డగించును.
1) ఆషేరు పెద్ద కుమారుడు–ఆది 46:17; సంఖ్యా 26:44; 1దిన 7:30
2) ఆషేరు గోత్రాధిపతులలో ఒకడు – 1 దిన 7:35

**ఇమ్మానుయేలు** =దేవుడు మనకు తోడైయున్నాడు. మన ప్రభువైన యేసుక్రీస్తు నామములలో ఒకటి – యెష 7:14 అతనికి ఇమ్మానుయేలు అని పేరు పెట్టును. 8:8ఇమ్మానుయేలా, పక్షి తన రెక్కలు విప్పునప్పటివలె. మత్త 1:22 ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు. 1:23 ఇమ్మానుయేలను పేరునకు --- తోడని అర్థము.

**ఇమ్లా** = యెహోవా నింపును, నెరవేర్చును. ప్రవక్తయగు మీకాయా పితరులలో ఒకడు – 1 రాజు 22:8,9; 2 దిన 18:7,8


**ఇర్పెయేలు** = స్వస్థపరచువాడు దేవుడు. బెన్యామీను గోత్రస్థానమందలి ఒక పట్టణము – యెహో 18:23

**ఇశ్రాయేలీయుడు**=అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల సంతతివాడు – లేవీ 24:11; సంఖ్యా 25:8; న్యాయా 7:14; 2 సమూ 17:25; యోహా 1:47; రోమీ 11:1; 2 కొరి 11:22

**ఇశ్రాయేలీయురాలు** = ఇశ్రాయేలు అను యాకోబు వంశస్థురాలు – లేవీ 24:10,11; ద్వితీ 22:19

**ఇశ్రాయేలీయులు**= యాకోబు వంశస్థులు – ఆది 32 అధ్యా నుండి 48 అధ్యా. వరకు 4 సార్లు; నిర్గ.లో 149 సార్లు, లేవీ.లో 60సార్లు, సంఖ్యా.లో 202సార్లు, ద్వితీ.లో 51సార్లు, యెహో.లో 132సార్లు, న్యాయా.లో 141సార్లు, రూతులో 4సార్లు, 1 సమూ.లో 122సార్లు, 2 సమూలో 61సార్లు, 1రాజు.లో 74సార్లు, 2 రాజు.లో 16సార్లు, 1దిన.లో 81సార్లు, 2 దిన.లో 85సార్లు, ఎజ్రాలో 31సార్లు, నెహె.లో 19సార్లు, కీర్త.లో 16సార్లు, ప్రస.లో 1సారి, పర.గీ.లో1సారి, యెష.లో 15సార్లు, యిర్మీ.లో 7సార్లు, విలా.లో 1సారి, యెహె.లో 138సార్లు, దాని.లో 2 సార్లు, హోషె.లో 4సార్లు, యేవే.లో2సార్లు, ఆమో.లో 20సార్లు, ఓబ.లో 1సారి, మీకా.లో 9సార్లు, నహూ.లో 1సారి, జెపె.లో 3సార్లు, కెక.లో 2సార్లు, మలా.లో 5సార్లు, మత్త.లో 1సారి, లూకా.లో 1సారి, అ.కా.లో 8సార్లు, రోమీ.లో 2సార్లు, 2కొరింథీలో 2సార్లు, ప్రక.లో 3సార్లు.

**గమనిక** – ఈ వాక్య భాగాలు మీ బైబిలులో పెన్సిలుతో గుర్తించండి. అర్థాలు రాసుకోండి. వాక్యాన్ని మరింకా బాగా అర్థం చేసుకోవటానికి సాయపడతాయి.



# వివాహవేదిక

## వరుని కోసం...

1) 26 సం॥రాల వయస్సు 5'4" ఎత్తు కలిగి M.B.A చదివి, కమ్మ కుటుంబం నుండి రక్షింపబడిన విశ్వాసియైన యువతికి 26-30సం॥ వయస్సు, సుమారు 5'6" ఎత్తు కలిగి, M.C.A or Engineer చేసిన విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించ వలసిన ఫోన్ నం. 08676-289713, 8374503189 **(SVV-M-271)**

2) 32 సం॥రాల వయస్సు 5'7" ఎత్తు కలిగి M.C.A చదివిన, BC.C మాల కుటుంబానికి చెందిన విశ్వాసియైన యువతికి 33-36సం॥ వయస్సు, సుమారు 5'8" ఎత్తు కలిగి M.C.A/M.Tech/ B.Tech or Software Engineer చేసిన విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించ వలసిన ఫోన్ నం. 9490429420 **(SVV-M-272)**

3) 38 సం॥రాల వయస్సు కలిగి గ్రాడ్యేషన్ చేసిన హెబ్రోను సహవాసానికి చెందిన గట్టి విశ్వాసియైన యువతికి 35-45సం॥ వయస్సు కలిగి హెబ్రోన్/ బ్రదరన్/లేమెన్స్ సహవాసానికి చెందిన మంచి విశ్వాసియైయుంటే చాలును. ఉద్యోగ ఆర్థిక విషయాలు పట్టింపు లేదు. అబ్బాయి పనిచేయాల్సిన అవసరం లేదు. దైవసేవలో ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్రదించ వలసిన ఫోన్ నం. 8374955633, 8374943399 **(SVV-M-273)**

**కవితా స్పందన**

## స్పందన ఒక చందన

**స్పందన ఒక చందన**
**స్పందన ఒక పత్రిక**
**ఆచార్య ఆరార్కే గారి ఆత్మీయ పుత్రిక**

**అది పంచుతుంది ఎంతో ఆత్మీయత**
**పెంచుతుంది నాలో ఆధ్మాత్మికత**

**అది ఇస్తుంది గనుక రక్షణ సందేశము**
**అయ్యింది అందరికి ప్రియము**

**తీరుస్తుంది మదిలోని సందేహము**
**అందుకై డా॥దేవ మీకు వందనము**

**ఇందులోని మాటలు దేవుని మాటలు**
**అది చదివిన వారికి జీవపుమూటలు**
**ఇస్తాయి ఎందరికో ఊరటలు**

**అది వెన్నలాగా మృదువు**
**వెన్నెలలాగా మనసును తాకు**
**ఎంత చదివినా ఇంకా రుచి**
**జుంటితేనెలాంటి జీవ వాక్యమది**

– శ్రీమతి డి.షాలేముకుమారి

### మే గ.ను.క జవాబులు

**అడ్డం ■**

1.అంతము 3.సమాధానము 5.రక్తము 8.రక్షణ 10.వత్తి 11.దిక్కు 12.నిజమే 14.శుభలక్షణము 15.కృప 16.బుద్ది 17.భూనివాసుల

**నిలువు ■**

1.అంకురము 2.ముఖము 3.సజీవులు 4.ధాన్యము 6.అనాదికాలము 7.సిగ్గు 9.ముఖలక్షణమే 10.వలె 13.ద్వీపముల 16.బుద్ల 17.భూషణ

## బాల స్పందన



### శ్రీమతి సుజాత సమర్పణ్

# అవసరమైంది యేసే

**ఆ**దివారం సండేస్కూల్లో దేవుని వాక్యం చెప్పడం అయింది. ఒక పాటను నేర్పారు. ఆ పాటకనుగుణంగా ఒక కథ చెప్పారు. ఆ పాట ఏంటంటే...

***"మణులు మాణిక్యములెన్నున్నా, మేడ మిద్దెలు ఎన్నున్నా మదిలో యేసు లేకున్నా ఎన్ని వున్నా అది సున్నా"***

పాట అయిన వెంటనే కథ చెప్పడం మొదలెట్టారు సండేస్కూలు టీచర్ గారు...

అది అత్యంత ధనవంతులు ఇల్లు. చాలా హడావిడి... వచ్చే చుట్టాలు, వెళ్ళే చుట్టాలు, ఆహ్వానాలు, వంటలు వండేవాళ్ళు, కాఫీలిచ్చేవాళ్ళు, ఎవరికి కేటాయించిన గదులు వాళ్ళకు చూపేవాళ్ళు, ఓహ్ ఆ హడావిడి అంతా ఇంతా కాదు.

ఆ యింటి యాజమానురాలికి ఒకటే ఆనందం. అయ్యగారు మర్నాటి విందుకు కావలసిన ఏర్పాట్లలో తన మునకలైయున్నారు.

హలో... అవును రవీ... ఫ్లైట్లోనా... జాగ్రత్త భోజనానికి మాత్రం మిస్ అవకూడదు సరేనా?

అమ్మా! తమ్ముడికి ఇప్పటికి ఇప్పుడే సెలవు దొరికిందట. ఫ్లైట్ బుక్ చేసుకొని వస్తున్నాడట. యజమానురాలి ఆనందానికి అవధులు లేవు. తన ముద్దుల కుమార్తెకు వివాహమైన 10సం॥రాలకు కుమారుడు జన్మించడం, వారింట్లో ఆనందానికి కారణం. ఊరంతా పందిరి, అందరికీ విందు చేసి తన సంతోషాన్ని వెలిబుచ్చడం... ఎంత చెప్పినా తక్కువే.

రావలసిన రోజు రానే వచ్చింది.. ఎన్నెన్నో కానుకలు, ముత్యాల ఉంగరాలు, ఫారిన్ డ్రెస్‌లు, బొమ్మలు, ఒకటేమిటి ఆ చిన్నబాబుకు వచ్చిన గిఫ్ట్స్ చూస్తే షాప్స్ అన్నీ అక్కడకే వచ్చాయా? అన్నట్టనిపించేంత వాతావరణం!!!

కూతుర్ని, అల్లుడ్ని చూసి మురిసిపోయారు ఆ యింటి యజమానులు. ఇంత కాలానికి కొడుకుకు జన్మనిచ్చిన వారి అల్లుడికి ఎంతో ఆస్థిని రాసిచ్చారు. అన్ని కబుర్లు అయిపోయాయి. ఇంతలో వచ్చిన వాళ్ళంతా ఏడీ! బాబు ఎక్కడ? బాబును చూచి వెళ్తామంటూ కొందరు, గిఫ్ట్ ఇచ్చేసి వెళ్తాం అంటూ మరికొందరు, వేరే ఫంక్షన్‌కు వెళ్ళాలంటూ కొందరు అనడంతో బాబును తీసుకురావడానికి వారి కుమార్తె లోనికి వెళ్ళింది. అక్కడ చూసిన దృశ్యం ఆమెకు మతిపోగొట్టింది. అక్కడ వున్న గిఫ్ట్స్ కింద పడి ఎగ ఊపిరి తీస్తున్న



కొడుకును చూచి కెవ్వుమని కేక పెట్టింది.

ఆ కేకలు విని పరుగెత్తి కొచ్చిన తల్లిదండ్రులు, మిగతావారు గుమికూడారు. **"అయ్యో.. అయ్యో.. ఈ భోజనాలు, ఈ ఫంక్షన్ హడావిడిలో పిల్లాడిని చూడాలి కదామ్మా!" "అయ్యో నీళ్ళు పట్టండి, అయ్యో పాలు పట్టండి"** అంటూ అరిచేవారెక్కువయ్యారు. ఇలా అందరూ హడావిడి పడేలోగా జరగకూడనిది జరిగిపోయింది. ఆ బాబు తల్లి, తండ్రి సొమ్మసిల్లిపోయారు.

హడావిడి కాస్తా కలవరం!! ఆనందమంతా విషాదం!! ఏమి చెప్పాలి? మాటల్లేవు. అంతవరకూ ఒకరి మాట ఒకరికి వినబడని ప్రాంతం.. ఒక్కసారిగా నిశ్శబ్ధవాతావరణం అలుముకుంది.

చూశారా బాలులూ! పండుగంతా లేక లేక పుట్టిన అబ్బాయి గురించి.. కాని వారంతా అసలు విషయం కంటే హంగులు, ఆర్భాటాలకే ఎక్కువ విలువ ఇచ్చారు. మనం కూడా అంటే. ఇవ్వవలసిన ప్రాముఖ్యతను దేవునికి యివ్వకుండా అన్ని పనులు చేస్తున్నాం. మొదటి స్థానం దేవుని కిస్తే ఆయన అన్ని విషయాల్లో మనల్ని వర్ధిల్ల చేస్తారు. "తను ప్రేమించిన వారిని ఆస్థికర్తలుగా చేస్తానంటున్నాడు." మన ప్రియ ప్రభువు.

అలానే దేవుడు మనకిచ్చిన అమూల్యమైన ఒకే ఒక జీవితం మన బాల్యం. మరలా రాదు. అయితే ఆ బాల్యాన్ని, యౌవ్వనాన్ని గుర్తుపెట్టుకోగలిగేంత ప్రభావమైన జీవితాన్ని జీవించాలే గాని, అనవసరమైన విషయాలకి, చెడు అలవాట్లకి మనం బానిసలం అవకూడదు. దేవుని వాక్యంలో "బాలుడు నడువవలసిన త్రోవ వానికి నేర్పుము. వాడు పెద్దవాడయినపుడు దానినుండి తొలగిపోడు, అని వుంది. కాబట్టి అసలు విషయాలైన దైవకృపలో, జ్ఞానములో ఎదుగుదాం! అనవసరమైన హంగులు, ఆర్భాటాలకూ బై బై చెబుదాం. సరేనా! గాడ్ బ్లెస్ యూ... ఆమేన్!

## మే గ.ను.క ఆల్ కరెక్టు వ్రాసినవారి పేర్లు

యస్. స్వర్ణలతజోనాతాన్–ఒంగోలు,
సంపతీజాన్‌పీటర్–పరకాల,
టి. శాంతరత్నం–ఏలూరు,
యం. రత్నకుమారి–అమ్మిరెడ్డిగూడెం,
బి. నాగమణి–గంపలగూడెం,
బి. మణిజయప్రకాష్–అమ్మిరెడ్డిగూడెం,
హెచ్. సరళమ్మ–గిద్దలూరు,
సి. హెచ్. కస్తూరిభాయి–చీరాల,
హెచ్. ఫ్లోరెన్సమ్మ–చిన్నదొర్నాల,
పి. దేవదానం–నంద్యాల,
బి. అనీమేరి–హైదరాబాదు,
కె. శెశీల్య–కంచికచర్ల,
వై. ఎస్తేరమ్మ–కంచికచర్ల,
కె. జయమ్మ–అనంతపురం,
డి. కె. సరోజనిక్రాంతి–విశాఖపట్నం,
మార్తాయేసుదాస్–జమ్మలమడుగు,
యమ్. దేవకృపషద్రక్–హన్మకొండ,
పి. యస్. భాగ్యవతమ్మ–గిద్దలూరు,
వై. పి. మేరీప్రమీల–హిందూపూర్,
కె. విమల–కొత్తవలస,
యు. యస్. పురుషోత్తం–ప్రొద్దుటూరు,
కె. కనకమ్మ–హన్మకొండ,
జి. గ్రేసమ్మ–నంద్యాల,
కె. విమల–హైదరాబాదు,
సుశీలమనోహర్‌రాజు–నంద్యాల,
జేన్‌ఆనంద్–డోన్,
యమ్. స్వర్ణలతఏంజల్–కర్నూలు,
కె. కృపానందం–చెన్నై,
యస్. యఫ్. కస్తూరిభాయి–మదనపల్లి,
కె. విజయ–తెనాలి,
జె. స్వామినాథన్–కుప్పం,
పి. నయోమి–బెంగుళూరు,
యస్. మెర్సిలారెన్స్–కాకినాడ,
బి. ఎలీషారావు–గుడివాడ,
కె. సుశీలవెంకటరత్నం–హన్మకొండ,
ఆర్. దీవెనకుమారి–ఏలూాలు,
యస్. దేవమణి–ఎమ్మిగనూరు,
ఝాన్సిశాంతకుమార్–హన్మకొండ
యన్. వసంత–బెంగుళూరు,
యమ్. మేరీ–కె. కోటపాడు,
టి. దీనమ్మక్రిష్టోఫర్–హన్మకొండ,
జి. రిబ్కమ్మ–కలసపాడు,
యన్. యస్. యమ్. శిరోమణి–కర్నూలు,
బి. అంబుజ–హన్మకొండ,
యస్. చంద్రప్రభ–సింగరాయకొండ,
టి. శోభారాణి–హన్మకొండ,
ఇ. వి. రమణయ్య–నెల్లూరు,
జి. దెబోరా–మెదక్,
బి. కెంపురత్నకుమారి–రంగంపేట,
యన్. సత్యనారాయణ–విశాఖపట్నం,
కె. దేవకరుణడేవిడ్–అనంతపూర్.

**ఒకతప్పుతో వ్రాసినవారు:**
యన్. హేమలతపాల్–మదనపల్లి,
రమణమ్మసోమయ్య–అనంతపురం,
యమ్. మనితప్రభాకర్–నంద్యాల,
డి. సుందరరాజన్–కుప్పం,
వి. భాగ్యలక్ష్మి–విశాఖపట్నం,
ఆర్. జయమ్మలాబాను–గుంతకల్లు,
జి. కె. యల్. సుగుణమ్మ–బద్వేల్,
యన్. అంజయ్య–చినకాకాని,
జి. ప్రభుదాస్–హైదరాబాదు,
కె. ప్రేమరూతు–గుంటూరు,
జి. పాల్–కలసపాడు,
జి. విమలప్రభావతి–బద్వేలు.

ప్రసంగ వేదిక

# క్లుప్త ప్రసంగాలు

## జాగ్రత్తపడుడి

1. మీ పిలుపును గూర్చి. 2 పేతురు 1:10
2. మీకు అప్పగించిన దానిని గూర్చి. కొలస్సీ 4:17
3. మీరు నిందారహితులుగా వుండుటకు. 2 పేతురు 3:14
4. ఆయన ఎప్పుడు వచ్చునో ఆయన రాక కొరకు. మార్కు 13:32,33
5. లోభమునకు ఎడమియ్యక. లూకా 12:15
6. మీరు నిష్కళంకులుగా వుండుటకు. 2 పేతురు 3:14
7. ఆయన విశ్రాంతిలో ప్రవేశించుటకు. హెబ్రీ 4:11

## దేవుని దూతల పరిచర్య

1. మనలను బలపరచును. లూకా 22:43
2. అపాయము రాకుండా కాపాడును. కీర్తన 91:11
3. మన పాదములకు రాయి తగలకుండా ఎత్తిపట్టుకుంటారు. కీర్తన 91:12
4. మన పక్షముగా యుద్ధము చేస్తారు. దాని 10:20
5. దేవుని సందేశమును తెలియజేస్తారు. లూకా 1:26-38; దాని 9:22
6. మనము వారచే కొనిపోబడతాము. లూకా 16:22
7. కావలియుండి మనలను రక్షిస్తారు. కీర్తన 34:7,2 రాజు 6:17

## దేవుని ఆశీర్వాదము (యెషయా 65:16)

1. ఐశ్వర్యమిచ్చును. సామె 10:22
2. సంతోషమిచ్చును. కీర్తన 21:6
3. ఎన్నటెన్నటికి ఆశీర్వదింపబడియుండును. 1దిన 17:27
4. నిత్యముండును. 2 సమూ 7:29; యిర్మీ 33:21
5. ఎవరు మార్చలేరు. సంఖ్యా 22:12
6. శ్రేయస్కరమైనది. కీర్తన 21:3
7. గొప్పవానిగా చేయును. ఆది 24:34,35

## బాప్తీస్మమనగా


1. పాతిపెట్టుట. రోమా 6:3,4, మార్కు 16:16
2. నమ్ముట. అ.కార్య 8:12
3. పాపములు కడిగివేయబడుట. అ.కార్య 22:16
4. జన్మించుట. యోహా 3:5, ప్రక 2:11; 1కొరి 12:13, ఎఫె 1:22
5. నూతన జీవితము పొందుట. రోమా 6:4; గలతీ 2:21
6, పునరుత్థాన జీవితము. రోమా 6:5; కొలస్సీ 2:12
7. నిరీక్షణ కలిగి జీవించుట. తీతు 3:5,6

## స్వాస్థ్యమైన జనము

1. సమాధానము కలుగజేసి ఆశీర్వదించును. కీర్తన 29:11
2. ప్రత్యేకపరచును. 1 రాజు 8:53
3. అలసినప్పుడు వారిని బలపరచును. కీర్తన 68:9; 29:11
4. వారిపై వర్షము సమృద్ధిగా కురిపించును. తీతు 3:6,7; కీర్తన 68:9
5. ఆయన విడనాడువాడు కాడు. కీర్తన 94:14
6. వారికి న్యాయము తీర్చును. కీర్తన 135:14
7. వాగ్దాన భూమిని స్వతంత్రించుకుంటారు. యెషయా 65:9; కీర్తన 69:35,36

## ఆయనకై కనిపెట్టువారు

1. వారిని ఆయన హెచ్చించును. కీర్తన 37:14
2. వారి ప్రార్థన ఆయన ఆలకించును. కీర్తన 40:1
3. వారు అవమానమొందరు. యెష 49:23
4. వారికి ఆయన రెండవ రాకడలో ప్రత్యక్షమగును. హెబ్రీ 9:28
5. వారికి ఆయన వాగ్దానము నెరవేర్చును. లూకా 2:25-28
6. వారి పట్ల ఆయన ఆనందించును. కీర్తన 147:11
7. వారు భూమిని స్వతంత్రించుకుంటారు. కీర్తన 37:10



ICHTHOOS BIBLE COLLEGE
GUDIVADA
బైబిల్ కాలేజి
Accredited by NATA
(A Theological Training wing of Gospel Prayer Temple Ministries)
దైవపిలుపు, సేవాసమర్పణ గల యువకులకు అమూల్య అవకాశం
గుడివాడ
హైదరాబాద్
రెవ. బర్నబాస్ సజ్జా
(ప్రెసిడెంట్-గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్)
4-61బి., పామర్రురోడ్, గుడివాడ - 521 301.
కృష్ణాజిల్లా. ఫోన్ : 08674 - 244398.
సెల్ : 9885681695,9440165439
ఇక్తూస్ బైబిల్ కాలేజ్ బ్రాంచ్
హైదరాబాదు పట్టణంలో 13 జూన్ 2011 నుండి
పునఃప్రారంభం
వివరములకు :
డైరెక్టర్ రెవ. బి. విజయపాల్ MBA., M.Th.(SAIACS)
సెల్ : 9494050102
కోర్సు వివరములు
B.Th. 3 సంవత్సరములు (English Medium) ఇంటర్ పాస్
Dip.Th. 2 సంవత్సరములు (Telugu Medium) 10వ తరగతి పాస్
C.Th. 2 సంవత్సరములు (Telugu Medium) 10వ తరగతి
ప్రవేశార్హతలు
మారుమనస్సు మరియు రక్షించబడిన అనుభవము.
దేవుని సేవార్థమైన దైవపిలుపు మరియు సమర్పణ
18 సం॥ల పైబడిన వయస్సు
* దైవ వాక్య పరిజ్ఞానము, పట్టభద్రులైన విదేశీ, స్వదేశీ సేవానుభవం కలిగి యువతీయువకులను సమాజ శ్రేయస్సుకై, దేవుని మహిమార్థమై క్రమశిక్షణాయుతంగా తీర్చిదిద్దాలనే భార హృదయులైన అధ్యాపక బృందం
* అన్నివేళలా విద్యార్థులకు అందుబాటులో అధ్యాపకులు
* వేలాది తెలుగు, ఇంగ్లీషు గ్రంథాలతో కూడిన చక్కటి లైబ్రరి
* వేదాంత విద్యతోపాటు మరికొన్ని చేతి వృత్తులు
* సువిశాలమైన ఆవరణ - స్త్రీలకు ప్రత్యేకమైన వసతి
Rev. Barnabas Sajja
Founder & President

# ప్రార్థన వేదిక

**1. కె.ఫణిరాజు – రాజమండ్రి**
భార్యకు బి.పి, కాళ్లనొప్పుల నుండి స్వస్థత కోసం

**2. కె.జయమ్మ – అనంతపూర్**
ప్రేమకుమార్ డిగ్రీ చదువు కోసం

**3. ఎ.షారోన్‌చంద్రశేఖర్‌రావు – కేసరపల్లి**
రత్నకుమారి కుటుంబం కోసం

**4. కె.ప్రిస్కిల్ల – జంగారెడ్డిగూడెం**
రాజేష్ ఆరోగ్యం, మారుమనస్సు కోసం

**5. యస్.శారాభాయి – రాజమండ్రి**
మూడవకుమారుడు రాజేషకుమార్ కోసం

**6. బి.కె.శ్యామలదేవి – కర్నూలు**
డానియేల్ రాజ్‌కుమార్ ఉద్యోగం కోసం

**7. యం.శాంతకుమారి – మండపేట**
పెద్దబ్బాయి వివాహం, చిన్నబ్బాయి చదువు కోసం

**8. ఎ.అప్పలరాజు – అరకులోయ**
శేఖర్ పరీక్షలు, జ్యోతి గర్భఫలం కోసం

**9. జె.యమ్.సశీలాభాయి – విశాఖపట్నం**
బ్యాంకు ఋణం నుండి ఇల్లు విడుదల కోసం

**10. పి.రాజు – తణుకు**
తండ్రిగారి గుండె చికిత్స, స్వస్థత కోసం

**11. పి.మాణిక్యం – విశాఖపట్నం**
నరాల బలహీనత, కనుదృష్టి స్వస్థత కోసం

**12. డి.శామ్యూల్ – మంగుళూరు**
సుకుమార్ వివాహము కోసం

**13. యస్.ధనలక్ష్మి – శ్రీకాకుళం**
క్యాన్సర్‌తో బాధపడుతున్న మార్త స్వస్థత కోసం

**14. యల్.కళావతి – మైలవరం (వైఎస్సార్.జిల్లా)**
సోని, పండుల చదువుల కోసం

**15. ఆర్.సరోజిని – రాజోలు**
చిన్నపాప M.Tech ప్రాజెక్ట్ వర్కు పూర్తిఅగుట కోసం

**16. యమ్.నాగమణి – విజయవాడ**
రమేష్‌బాబు రైల్వే ఉద్యోగం కోసం

**17. వి.ప్రభుదాస్ – ఏలూరు**
కుమార్తెల వివాహలు ప్రభువు బిడ్డలతో జరుగుట కోసం

**18. యమ్.అశోక్‌కుమార్ – అనంతపురం**
టైఫాయిడ్ జ్వరం నుండి స్వస్థత కోసం

**19. కె.స్నేహలత – అనంతపూర్**
స్నేహప్రియ, అశోక్‌ల చదువు, భవిష్యత్తు కోసం

**20. జి.గణేశ్వరరావు – మొగల్తూరు**
పడిపోయారు, త్వరగా కోలుకోవడం కోసం

**21. డి.కె.జైన్‌సుదేవి – జమ్మలమడుగు**
ప్రభుకుమార్‌కు ఉద్యోగము వచ్చుట కోసం

**22. యన్.మెర్సిభాయమ్మ – భద్రాచలం**
హార్ట్ స్టంట్ వేయాలన్నారు. స్వస్థత కోసం

**23. టి.డేవిడ్ – వెలుగోడు**
కిరణ్‌కుమార్–సుచరితల గర్భఫలం కోసం

**24. జి.మార్తమ్మ – వినుకొండ**
క్రీస్తురాణి, దివ్యభారతి చదువుల కోసం

**25. ఎ.పుల్లయ్య – కడప**
మనుమడు ఆరోగ్యం, ఎదుగదల కోసం

**26. కె.అనంద్‌ప్రేమరాజ్ – హైదరాబాదు**
కోటక్, యస్‌బిఐ, జెఎిటీస్ పరీక్షల కోసం

**27. కె.కస్తూరితిలకం – విజయనగరం**
ఉద్యోగం, వివాహం కోసం

**28. కె.రాణి – చాగల్లు**
సుదర్శన్, రాణిల ఆరోగ్యం కోసం

**29. జి.స్వర్ణలతా సుందర్ – ఎరముక్కపల్లె**
విన్నీఫ్రెడ్, సందీప్‌ల మంచి భవిష్యత్తు కోసం

**30. వై.తాతారావు – ముంబాయి**
సునీత వివాహం, నాగరత్నం కిడ్నీ స్వస్థత కోసం

## మెదడుకు మేత

# బైబిలు లోని పక్షులు 36

కూర్పు - పాస్టర్ పి.ప్రతాప్ కుమార్

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పె | వ | బో | క్షి | గా | జు | రా | క్షి | ప | క్ష | న | ము | మ | నె | వ్వ | ట్ట |
| కా | నౌ | రు | ని | ప | మా | తె | వు | గ | క | ల | రి | మ | డు | పి | గా |
| ల | కి | గా | బో | డు | క | ట్ట | ల్ల | గా | బ్బి | మ | లి | పో | తు | జా | నం |
| పా | ర | వు | గా | ల్ల | ము | కాం | చ | గ | కొం | న్న | చి | తీ | న | ద్ద | గ |
| డై | గా | రి | క | కు | న | చె | ము | కౌ | ద్ద | ణ | ట్ట | క | చ్చు | పి | దా |
| పో | పి | తుం | కు | వ | ల్ల | రు | గు | జు | బ్బి | ల | పె | గ | క్షి | పూ | డు |
| క | పో | డు | రు | త | ము | వు | కి | పి | రు | క్రౌం | డి | రి | క్షి | పూ | డు |
| రు | గు | బో | క్షి | న్న | గ | కా | కా | ట్ట | డ్ల | కో | కో | ప | బ | ట్ట | కో |
| వ్వ | ద్ద | వ | టె | ప | బో | కి | ల | రు | ప్పు | ల్ల | తి | జు | పి | డి | గు |
| పె | రు | గ | చె | కం | డ | డే | మా | ని | తు | జా | పి | డు | పుం | తు | ట్ట |
| వా | ల్ల | బా | కొం | తు | డి | రు | బ్బి | ల | క | గ | రే | జు | బో | గూ | డ |
| పై | న | గు | ల | డి | హం | గి | గ | ఒ | పా | పూ | పై | డ | కొం | బు | సం |
| పి | గు | కో | డ్ల | క | బు | చ్చు | పై | హం | వు | స | గూ | షా | డె | బా | గ |
| వ్వ | క్షి | చ | వె | గూ | మా | కు | ట్ట | ని | ర | డి | గ | కొం | డ | గూ | కొం |
| పి | గ | డే | క | ల | బ | డు | సం | జు | ము | పుం | కో | కి | ల | మా | స |
| క | బా | బో | వ | కౌ | బ | ల | క్షి | ప | చ | క్రౌం | త | మై | థ | హం | డి |

1. గబ్బిలము
2. చిన్నకొంగ
3. కోడిపుంజు
4. చెరువు కాకి
5. కొంగ
6. కోకిల
7. కాకి
8. గువ్వ
9. పక్షిరాజు
10. గద్ద
11. డేగ
12. ఒకజాతిపక్షి
13. కోడిపెట్ట
14. కాంకపక్షి
15. కుకుడుగువ్వ
16. గరుడపక్షి
17. తీతుపిట్ట
18. గుడ్లగూబ
19. క్రౌంచపక్షి
20. నిప్పుకోడి
21. కౌజుపిట్ట
22. నెమలి
23. గూడకొంగ
24. పావురము
25. పూరేడుపిట్ట
26. మాలకాకి
27. సంకుబుడికొంగ
28. హంస
29. వానకోవెల
30. పెద్దబోరువ
31. కపిరిగాడు
32. గూడబాతు
33. నల్లపోరువ
34. తెల్లగద్ద
35. పైగిడికంటె
36. పిచ్చుక

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.

2. పూర్తిచేసిన గ.ను.క. లు **వచ్చేనెల (జులై15లోపు)** మాకందేటట్లు పంపాలి. ఇతర రాష్ట్రాల్లోని పాఠకుల సౌకర్యార్థం ఈ మార్పు చేశాము. గమనించగలరు.

పూర్తి చేసి పంపిన వారి పేరు.......................

ఊరి పేరు ..........................................

స్పందన కోడ్ నంబరు ..............................

## జూన్ గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ⊗ | 3 | ⊗ | 4 | | 5 |
| | ⊗ | | ⊗ | 6 | | 7 | | ⊗ | |
| 8 | | | | | ⊗ | | ⊗ | 9 | |
| | ⊗ | | ⊗ | 10 | 11 | | | ⊗ | |
| ⊗ | 12 | | | ⊗ | | ⊗ | ⊗ | 13 | ⊗ |
| 14 | ⊗ | | ⊗ | 15 | | | 16 | | 17 |
| | ⊗ | ⊗ | 18 | ⊗ | | ⊗ | | ⊗ | |
| 19 | | | | ⊗ | ⊗ | 20 | | | |
| ⊗ | 21 | | | | ⊗ | | ⊗ | ⊗ | |
| 22 | ⊗ | 23 | | ⊗ | 24 | | | | ⊗ |

## అడ్డం

1. ఎవడైనను దేవునికి జ్ఞానం నేర్పునా? - - - - వాసులకు ఆయన తీర్పు తీర్చును గదా! (యోబు)
4. బుద్ధి జ్ఞానముల సర్వ - - - లు ఆయన యందే గుప్తములై యున్నవి. (కొలస్సీ)
6. కపటము చూపి - - - - జరిగించువారు యెహోవాకు అసహ్యులు (కీర్తన)
8. తన - - - - - - మన్నించువాడు ఘనతనొందును. (సామెతలు)
9. ప్రేమ అన్నిటికిని - - కొనును. అన్నిటిని నమ్మును.
10. విశ్వాస మర్మమును పవిత్రమైన - - - - తో గైకొనువారై వుండవలెను (తిమోతితో పౌలు)
12. అధ్యక్షుడు 'సంపూర్ణ - - - కలిగి తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను'. (తిమోతి)
15. రక్షింపబడువారికి జీవార్థమైన - - - - - - - గాను వున్నాము. (కొరింథీ)
19. కక్కులు పెట్టబడి పదునుగల కొత్తదైన - - - - మ్రానుగా నిన్ను నియమించి వున్నాను. (యెషయ)
20. భూమిని లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములునీవే - - - -
21. తండ్రివైన అబ్రాహామా, నా యందు కనికరపడి, తన వ్రేలికొనను నీళ్ళలో ముంచి నా - - - - - చల్లార్చుటకు లాజరును పంపుము.
23. నీ తల తోడని - - పెట్టుకొనవద్దు.
24. మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను - - - - ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను. (2 పేతురు)

## నిలువు

1. నా మందిరములో ఆహారముండునట్లు - - - - భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకొని రండి. (మలాకి)
2. క్రీస్తు విషయమైన అనుభవ జ్ఞానము చేత ఈ - - - - - - లను తప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుబడిన ఎడల వారి కడపటి స్థితి మరి చెడ్డదగును (2పేతురు)
3. చూడుము నా - - చేతులమీదనే నిన్ను చెక్కియున్నాను.
5. - - - - - ను అప్పిచ్చువారును భాగ్యవంతులు (కీర్తన)
7. పారసీక రాణియైన ఎస్తేరు అసలు పేరు - - -
11. నీనెవే పట్టణ ప్రజలకు దేవుడిచ్చిన కృపాకాలపు దినాలు - - - -
13. వెండికి - - తగినది. (సామెతలు)
14. మొట్టమొదటి హతసాక్షి - - - అని అర్థము.
16. ధనవంతుడు తన ప్రయత్నములలో - - పోవును (యాకోబు)
17. చీకటి మిమ్మును కమ్ముకొనకుండునట్లు మీకు వెలుగు వుండగానే - - - - (యోహాను)
18. నేను రాజుల - - - - ను విప్పెదను. (యెషయ)
20. - - - పలుకుట రాజు వశము (సామెతలు)
22. ఒక అక్షరము పేరుగల ఐగుప్తురాజు - (2రాజులు)

# శుభాకాంక్షలు

స్పందన పరిచర్యల ప్రార్థనా సహకారులు, పోషకులు సోదరులు శ్రీ మంగయ్య గారు, శ్రీమతి సత్యవతమ్మ గార్ల 50వ వివాహదినోత్సవము 6-5-11న దేవుని మహామార్గమై జరిగింది.





కుటుంబ సభ్యులందరూ కలసి ఈ శుభసందర్భాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు సమర్పించారు. వారితో పాటు పాఠకులమైన మనము కూడా దేవునికి స్తుతులు సమర్పిద్దాము.





స్పందనలో ప్రముఖ రచయిత సోదరులు ఎలూజై గారి సోదరి జూలియా కాంతి, సువర్ణ రాజుల పరిశుద్ధ వివాహము 20-5-11న జరిగింది. 19 తేది జరిగిన బెట్రోతల్ మీటింగ్‌లో డా॥ దేవ గారు ప్రసంగించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు

RNI No: 32106/76 Regd No. VJ/057/2009-11
Licenced to post without pre-payment No. PMG/VJ/PWPP/21/2009-11



మారుమనస్సు కోసం డా॥ దేవ గారు రక్షణ తీర్మానపు పిలుపునిచ్చినప్పుడు ప్రతిస్పందించి ప్రార్థనలో ఉన్న ప్రజలు